
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## ఎస్పీని కలిసిన నూతన డిఎస్పీ



**నెల్లూరు క్రైమ్, జనవరి 17, ప్రభాతవార్త :** నెల్లూరు టౌన్ డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన దీక్ష శనివారం జిల్లా ఎస్పీ అజిత వేజెండ్లను జిల్లా పోలీసు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నగరంలో శాంతి భద్రతల కోసం తీసుకోవాల్సిన చర్యలపై ఎస్పీ పలు సూచనలు చేశారు.

## ఉనికి కోసమే ప్రతిపక్షం ఆరాటం

- నిండుకుండలైన జలాశయాలపై దండయాత్ర రాజకీయాలు
- వైసిపి ప్రభుత్వ వైఫల్యాలు,నేతలపై ఆనం విమర్శలు



**అనంతసాగరం, జనవరి 17,ప్రభాతవార్త :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సమర్థవంతమైన నీటి యాజమాన్య విధానాన్ని అమలు చేస్తుండడంతో అన్ని జలాశయాలు నిండుకుండలుగా కళకళలాడుతున్నాయని దీన్ని ఓర్వలేని ప్రతిపక్షం దండయాత్ర రాజకీయాలకు పాల్పడుతుందని రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి విమర్శించారు. శనివారం అనంతసాగరం మండలంలోని సోమశిల జలాశయాన్ని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పరిశీలించారు. ఈసందర్భంగా నీటి నిల్వలు, ప్రవాహ స్థితిగతులపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ప్రతిపక్ష నేత వైఎస్‌జగన్మోహన్‌రెడ్డిపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. నిండుకుండలు ఉన్న జలాశయాల వద్దకు దండయాత్రలు చేసి వచ్చి ప్రతిపక్షం ఏం చేయాలనుకుంటుందో చెప్పాలని ప్రశ్నించారు. వైఎస్ ప్రభుత్వ పాలనలో సోమశిల, కండలేరు జలాశయాలను అసలు పట్టించుకున్నారా, రోప్‌లు, గేట్ల మెయింటెనెన్స్ కోసం ఒక్కరూపాయి ఖర్చు చేశారా అంటూ వైఎస్‌జగన్‌ను, జిల్లా వైసిపి నేతలను సూటిగా సవాల్ విసిరారు.

❖ 2021లో సోమశిల జలాశయానికి భారీ వరద ప్రవాహం వచ్చి జలాశయం దెబ్బతిన్నప్పటికీ, అప్పటి వైసిపి ప్రభుత్వం మరమ్మత్తులకు నిధులు విడుదల చేయలేదని మంత్రి మండిపడ్డారు.సోమశిల మరమ్మత్తులకు 112 కోట్ల రూపాయలు మంజూరు చేసి కేవలం 32కోట్ల రూపాయల పనులు మాత్రమే చేసి వదిలేశారని విమర్శించారు. జగన్‌సొంత జిల్లా కడపలోని అన్నమయ్య జలాశయం గేట్లు కొట్టుకుపోయినప్పుడు కూడా వైసిపి ప్రభుత్వం మరమ్మత్తులకు రూపాయి కూడా ఖర్చు చేయలేదన్నారు. వరదల్లో అనేకమంది ప్రాణాలు కోల్పోయినా, బాధితులను పరామర్శించేకు కూడా అప్పటి ముఖ్యమంత్రి వెళ్ళలేదని విమర్శించారు. అయితే వరదల్లో మరణించిన కుటుంబాలకు నారా భువనేశ్వరి ఆర్థికసహాయం అందజేశారన్నారు.

**నెల్లూరు జిల్లాలో 140 టీఎంసిల నీరు అందుబాటులో ఉంది**

ప్రస్తుతం నెల్లూరు జిల్లాలోని జలాశయాల్లో సుమారు 140టీఎంసీల నీరు అందుబాటులో ఉందని, సాగు, తాగునీటి అవసరాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు. చుక్కనీటి బొట్టుకూడా వృథాకాకుండా పటిష్టమైన నీటినిర్వహణ చేపడుతున్నామన్నారు.

❖ వైసిపి చేసిన అవినీతి , నిర్లక్ష్యపు పాపాలను కూటమి ప్రభుత్వం మోస్తూ రాష్ట్రాన్ని గాడిలో పెడుతోందని మంత్రి వ్యాఖ్యానించారు.రాష్ట్రానికి భారీ ఎత్తున పెట్టుబడులు వస్తున్నా వైసిపి నేతలు ఇంకా బురదజల్లే రాజకీయాలకే పరిమితమవుతున్నారని విమర్శించారు. ప్రభుత్వ జీవోలను తగలబెట్టిన ఘనత కూడా వైఎస్‌జగన్మోహన్‌రెడ్డిదేనన్నారు.

**సుపరిపాలనే కూటమి ప్రభుత్వ లక్ష్యం**



రాష్ట్రానికి సుపరిపాలన అందించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అభివృద్ధి, సంక్షేమం, వనరుల సమర్థ వినియోగంతో ప్రజలకు అండగా నిలుస్తామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు. కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## అరు నెలలుగా గోంతెండుతున్న రామిరెడ్డి పల్లి గిరిజన కాలనీ

- రోజువారి అవసరాలకు ట్యాంకర్‌ల ద్వారా నీరు కోనుగోలు
- పట్టించుకోని పాలకులు,అధికారులు



**రాపూరు,జనవరి17ప్రబాతవార్త** మండల కేంద్రమైన రాపూరు మేజర్ పంచాయితీ పరిధిలోని రామిరెడ్డి పల్లి గ్రామంలో గత అరు నెలలుగా తాగునీరు రాక గ్రామంలోని గిరిజన కాలనీ,బీసి కాలనీలోని యాదవ కుటుంబాలు అల్లాడిపోతున్నాయి. గ్రామంలోని తాగునీటి కుళాయిల పైపులైను మరమత్తులకు లోనై ఈ రెండు కాలనీలలో పంచాయితీ కుళాయిల ద్వారా తాగునీరు రాకపోవడంతో కాలనీలోని గిరిజన, యాదవ కుటుంబాలలోని వారు తాగునీటికి,రోజు వారి అవసరాలకు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై ఎన్నిసార్లు పంచాయితీ అధికారులకు విన్నవించుకున్న వారు పట్టించుకోవడం లేదని వారు వాపోతున్నారు. దీంతో తాగునీటి, రోజువారి నీటి అవసరాల కోసం అద్దెకు నీటి ట్యాంకర్లను తీసుకోని కాలం వెల్లదీస్తున్నట్లు వారు తెలిపారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి రామిరెడ్డిపల్లి గ్రామంలోని తమ రెండు కాలనీలకు వెంటనే పంచాయితీ కుళాయిల ద్వారా నీటి సరఫరాల జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## కోట్లాది రూపాయాలతో సర్వేపల్లి అభివృద్ధి చేస్తున్నాం

- ఎమ్మెల్యే సోమిరెడ్డి



**మనుబోలు జనవరి 17 ప్రభాతవార్త** కోట్లాది రూపాయాలతో సర్వేపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఇందులో భాగంగా మూడు కోట్ల 58 లక్షలతో పొదలకూరు మనుబోలు రోడ్డు మంజూరు చేసామన్నారు. శనివారం ఆయన మనుబోలు మండలం కొండుపాలెం గ్రామంలో మెట్టు రవీంద్రరెడ్డి దాతృత్వంతో నిర్మించిన వాటర్ ప్లాంట్‌ను ప్రారంబించారు. మాతమ్మ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురుని పరామర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆయన తల్లిదండ్రులను , నా తల్లిదండ్రులను విమర్శించే అర్హత కాకాణికి ఉందా అంతు ప్రశ్నించారు. అసభ్య పదజాలంతో మమ్మల్ని తిట్టడం తప్ప ఆయన చేసింది ఏమి లేదని ఎద్దేవ చేశారు. దేశంలోనే 4 వేలు పెన్షన్ ఇస్తున్నత ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కిందని అన్నారు. మంచినీటి కొరత లేకుండా సర్వేపల్లి నియోజకవర్గంకి 11 కోట్ల 85 లక్షలతో 428 పనులు మొదలు పెట్టామని అన్నారు. వీరంపల్లిలో జెజెఎం కింద కోటి 20 లక్షలతో పనులు చేస్తున్నామని అన్నారు. మండలంలో జెజెఎం కింద 16 కోట్లా 14 లక్షలతో వివిధ గ్రామాల్లో పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని అన్నారు. టిడిపి నాయకులు పొన్నూరు రామకృష్ణయ్య, మస్తాన్‌నాయుడు, ఏటూరు కోదండరామిరెడ్డి, పొట్టేళ్ళ ప్రసాద్, రఘురామయ్య, రవీంద్రరెడ్డి, రామకృష్ణ, ఇనమడుగు వేణుగోపాల్‌రెడ్డి, పచ్చిపాల రామిరెడ్డి, రాయపాటి నూనె లక్ష్మయ్య,సాని వెంకట రామయ్య, శివుడు రాజాగౌడ్,జి.తేంద్రగౌడ్ తదితరులు పాల్గోన్నారు.

## రూ. 39,70,708 ముఖ్యమంత్రి సహాయానిధి చెక్కులు పంపిణీ



**గూడూరు, జనవరి 17, ప్రభాతవార్త** ముఖ్యమంత్రి సహాయ నిధి 19వ విడత 51 చెక్కులను లబ్ధిదారులకు క్యాంప్ కార్యాలయం నందు ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా గూడూరు శాసనసభ్యులు పాశిం సునీల్ కుమార్ మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేసుకుని ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 39 లక్షల 7 వేల 708 రూపాయుల 51 చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. అనంతరం లబ్ధిదారులు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఎంతో ఖర్చుతో కూడిన చికిత్స చేయించుకోవటం కోసం ఎమ్మెల్యేని సహాయం కోసం అడిగితే అడిగిన వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా తమకు ఆర్థిక సహాయం అందజేశారని, వారు చేసిన సహాయం ఎప్పటికీ మర్చిపోమని ఈ సందర్భంగా సునీల్ కుమార్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బిల్లు చెంచు రామయ్య, చిల్లకూరు దశరథ రామ్ రెడ్డి, సేలం కిరణ్ కుమార్, పూడిపర్తి ప్రవీణ్ రెడ్డి, ప్రవీణ్ కుమార్ రెడ్డి, గణపతి, కిషోర్ నాయుడు, మట్టం శ్రావణి రెడ్డి, నెలబల్లి భాస్కర్ రెడ్డి, ఎస్కే జలీల్, వాటంభేటీ హరి తదితరులు పాల్గొన్నారు.

## రైతుల భూములకు పూర్తి చట్టబద్ధత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం





**అనంతసాగరం, జనవరి 17, ప్రభాతవార్త :** రైతుల భూములకు పూర్తి చట్టబద్ధత, భద్రత కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు. మండలంలోని ఉప్పలపాడులో శనివారం మీ భూమి-మీహక్కు కార్యక్రమంలో భాగంగా నూతన పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొని రైతులకు పాస్‌పుస్తకాలను అందజేశారు. తొలుత మండల నాయకులు మంత్రి ఆనంకు ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆనం మాట్లాడుతూ అధికారం చేపట్టిన వెంటనే రైతుల హక్కులను హరించే ల్యాండ్ టైటలింగ్ చట్టాన్ని రద్దు చేశామని గుర్తు చేశారు. రైతుల భూమి హక్కులకు భద్రత కల్పించాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.ప్రభుత్వ రాజముద్రతో క్యూ ఆర్ కోడ్‌తో జారీ చేసిన నూతన పట్టాదారు పాస్‌పుస్తకాలు పూర్తిగా చట్టబద్ధత కలిగినాయన్నారు. ఈ క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే భూయజమానికి సంబంధించిన అనిన వివరాలు తక్షణమే కనిపిస్తాయని వివరించారు. గత ప్రభుత్వం ఇచ్చిన పాస్‌పుస్తకాలకు తమ ప్రభుత్వం ఇస్తున్న పాస్‌పుస్తకాలకు మధ్య ఉన్న తేడాను రైతులకు సులభంగా అర్థమయ్యేలా మంత్రి వివరించారు. గత ప్రభుత్వం ఇచ్చిన పాస్‌పుస్తకాలు చెల్లని నోట్లతో సమానమని, విలువలేనివని తమ ప్రభుత్వం జారీ చేస్తున్న పాస్‌పుస్తకాలు మాత్రం రిజర్వ్‌బ్యాంక్ జారీచేసిన కరెన్సీ నోట్ల మాదిరిగా పూర్తి విలువ, భద్రత, చట్టబద్ధత కలిగి ఉన్నాయన్నారు. నెల్లూరుజిల్లాలో 235గ్రామాల్లో రీసర్వే చేపట్టిన గట ప్రభుత్వం ఇచ్చిన పాస్‌పుస్తకాల స్థానంలో నూతన పాస్‌పుస్తకాలు ఇస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కోటి మంది రైతులకు నూతన పాస్‌పుస్తకాలు ఇవ్వడమే లక్ష్యంగా మంత్రి పేర్కొన్నారు. 2026 డిసెంబరు నాటికి రెవెన్యూ వ్యవస్థలోని లోపాలను పూర్తిగా ప్రక్షాళణ చేసి రైతులు, ప్రజలకు అండగా నిలుస్తామని మంత్రి ఆనం తెలిపారు.

❖ ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ కార్యక్రమాలపై మంత్రి మాట్లాడుతూ ఎవరూ ఊహించని విధంగా ఆరుప్రధాన పథకాలను ప్రకటించి వాటి ద్వారా 60కిపైగా సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్నామన్నారు. ప్రజలపై భారం పడకుండా ఆర్టీసికి ప్రభుత్వం 1144కోట్ల రూపాయలు చెల్లిస్తూ ఉచిత బస్సు-స్త్రీనిధి పథకాన్ని అమలు చేస్తుందన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా 10వేల కోట్లను తల్లుల ఖాతాల్లో జమచేశామని, అన్నాక్యాంటీన్ల ద్వారా ఇప్పటివరకు నాలుగుకోట్ల మందికి భోజనం అందించామని, కోట్లాది రూపాయలతో పించన్లు క్రమం తప్పకుండా అందిస్తున్నామన్నారు. అలాగే గ్యాస్ సంస్థలకు ప్రభుత్వమే డబ్బులు చెల్లిస్తూ ప్రజలకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామన్నారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రెండు విడతల్లో 6310కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లోజమచేశామని త్వరలోనే 3వ విడత నిధులు కూడా జమచేస్తామని హామీ ఇచ్చారు. విద్యుత్ రంగంలో సంస్కరణలు తీసుకొచ్చి ట్రూ అప్ చార్జీలను పూర్తిగా రద్దుచేశామని, విద్యుత్ చార్జీలనఉ 29పైసలు తగ్గించామన్నారు. రాబోయే మూడేళ్ళలో ఒక్క యూనిట్‌కు 1.27రూపాయలు తగ్గిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం ఐదేళ్ళలో విద్యుత్ చార్జీజను పెంచుకుంటూ పోతే తమ ప్రభుత్వం తగ్గించేందుకు చర్యలుచేపట్టిందన్నారు. ఈకార్యక్రమంలో ఆర్‌డిఒ పావని, సర్పంచ్ ప్రశాంతి, తెలుగుదేశంపార్టీ నాయకులు వల్లూరు శ్రావణి, తిరుపతమ్మ, స్థానిక ప్రజా ప్రతినిధులు , అధికారులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రణాళికబద్ధంగా ఏటి పండుగ ఏర్పాట్లు పూర్తి

**అధికారులతో కమిషనర్ పర్యవేక్షణ**



**నెల్లూరు కార్పోరేషన్, జనవరి 17 ప్రభాతవార్త :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ స్థానిక 52వ డివిజన్ రంగనాయకుల పేట, తిక్కనపార్కు సమీపంలోని పెన్నానదితీరంలో జరుగుతున్న ఏటి పండగ అన్ని ఏర్పాట్లు పనులను అధికారులతో కలసి ప్రణాళిక బద్ధంగా పూర్తి చేశామని కమిషనర్ పేర్కొన్నారు. శనివారం పారిశుద్ధ్య నిర్వహన పనులను చేపట్టి విచ్చేసిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాం కలగకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా ఏటి పండుగకు పెద్దసంఖ్యలో విచ్చేసే మహిళలు, చిన్నారులు పెన్నానది నీటిలో లోతు ప్రాంతాలకు వెళ్ళకుండా రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని విభాగాల అధికారులను సమన్వయం చేసుకుంటూ ఏటి పండుగను పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలని కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి పొంగూరు నారాయణతో కలిసి విద్యుత్ ఏర్పాట్లను సిబ్బంది పర్యవేక్షణ



**నెల్లూరు, జనవరి 17, ప్రభాతవార్త -వైద్యం** నెల్లూరు జిల్లాలో సంక్రాంతి పండుగ అనంతరం ఆహ్లాదకరంగా ఉత్సాహంగా నిర్వహించే యేటి పండుగ కార్యక్రమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం సజావుగా నిర్వహించేందుకు విద్యుత్ శాఖ పరంగా అవసరమైన అన్ని ఏర్పాట్లను సూపరింటెండెంట్ ఇంజనీర్ కే.రాఘవేంద్రం, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ శ్రీధర్‌లు అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణతో కలిసి జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ కే.రాఘవేంద్రం, నెల్లూరు టౌన్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ శ్రీధర్, డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ కిరణ్, అసిస్టెంట్ ఇంజనీర్ రమణ, ఇతర సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యుత్ సరఫరా ఎక్కడా అంతరాయం లేకుండా కొనసాగడంతో, ప్రజలు పండుగను ఆనందంగా జరుపుకుంటున్నారు.

## చెన్నూరు కట్టాలమ్మ తల్లిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉంది

- మాజీ మంత్రి, జిల్లా వైసిపి అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి



**గూడూరు రూరల్, జనవరి 17, ప్రభాతవార్త** చెన్నూరు కట్టాలమ్మ తల్లిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని మాజీ మంత్రి, జిల్లా వైసిపి అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం గూడూరులోని కట్టాలమ్మ అమ్మవారి గ్రామోత్సవ కార్యక్రమం లో ఎమ్మెల్సీ, గూడూరు నియోజక వర్గం వైసిపి ఇంచార్జి మేరిగ మురళీధర్‌తో మాజీ మంత్రి, జిల్లా వైసిపి అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెన్నూరు గ్రామస్తుల ఆహ్వానం మేరకు కట్టాలమ్మ అమ్మవారిని దర్శించుకోవడం సంతోషం అన్నారు. కట్టాలమ్మ అమ్మవారి ఉత్సవాల్లో పాల్గొనే అవకాశం కల్పించిన గ్రామస్తులకు, స్థానిక నాయకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామస్తులంతా కలిసి వేడుకగా ఉత్సవాలు నిర్వహించుకుంటున్నందుకు అభినందనలు తెలిపారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గ్రామాలతో పాటు, అనేక కాలనీలు, దళిత వాడలలో, టిటిడి నిధుల ద్వారా దేవాలయాలకు నిధులు మంజూరు చేశారన్నారు. వైయస్సార్సీపి హయాంలో టిటిడి శ్రీవాణి ట్రస్ట్ ద్వారా సేకరించిన నిధులు రాష్ట్ర వ్యాప్తంగా అనేక దేవాలయాలు నిర్మించుకునేందుకు అవకాశం కలిగిందన్నారు. ప్రజలలో ఆధ్యాత్మిక భావన పెంపొందితే శాంతి, సామరశ్యాలతో, మెలిగే అవకాశం కలుగుతుందన్నారు. గ్రామస్తులంతా ఏకమై ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు సహకరించుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. ప్రభుత్వాలు కూడా భక్తుల మనోభావాలను గౌరవించి దేవాలయాల నిర్మాణానికి, నిర్వహణకు, మరమ్మత్తులకు, అవసరమైన నిధులు మంజూరు చేయాలన్నారు. గ్రామస్తులు, భక్తుల మనోభీష్టం మేరకు ధర్మకర్తలి మండలి సభ్యులు, ఉభయ దాతలు ఉత్సవాలు నిర్వహించుకోవాలని తెలిపారు. కట్టాలమ్మ అమ్మవారి ఆశీస్సులు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మీద, గూడూరు నియోజకవర్గ ఇన్చార్జ్ మేరిగ మురళీధర్ మీద, జిల్లా ప్రజల మీద ఎల్లవేళలా ఉండాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నానన్నారు. ఆయన వెంట వైసిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు ఉన్నారు.

# పెన్నా తీరాన జనజాతర

# అంగరంగ వైభవంగా ఖిఏటి పండుగఖి సంబరాలు

- ❖ నెల్లూరులో గొబ్బెమ్మల కోలాహలం..చిన్నారులతో కలిసి పతంగులు ఎగురవేసిన మంత్రి నారాయణ
- ❖ ముగిసిన సంక్రాంతి సంబరాలు పెన్నా నదిలో వైభవంగా దేవతామూర్తుల దర్శనం గొబ్బెమ్మల నిమజ్జనం
- ❖ కళకళలాడిన పెన్నా తీరం: తెలుగు సంస్కృతి, జానపద కళల మేళవింపుగా ఏటి పండుగ
- ❖ ఏటి పండుగకి ఘనంగా ఏర్పాట్లు చేసిన జిల్లా యంత్రాంగం





**నెల్లూరు, జనవరి 17, ప్రభాతవార్త-వైద్యం :** నెల్లూరు నగరంలోని పెన్నా నది తీరం సంక్రాంతి సంబరాలతో పులకించిపోయింది. సంక్రాంతి ముగింపు వేడుకగా జరుపుకునే ఏటి పండుగఖి శనివారం నాడు అత్యంత వైభవంగా జరిగింది. వేలాదిగా తరలివచ్చిన నగరవాసులతో పెన్నా తీరం జనసంద్రమైంది.

❖ ఈ వేడుకలకు రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగురు నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా మంత్రికి జిల్లా అధికారులు, టీడీపీ నేతలు ఘన స్వాగతం పలికారు. అనంతరం మెప్మా మహిళలు మరియు వివిధ జిల్లాల నుంచి వచ్చిన మహిళలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను మంత్రి సందర్శించి, వారిని ఉత్సాహపరిచారు.

**ఆధ్యాత్మికత సాంస్కృతిక వేడుకలు**

దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో 12 ప్రముఖ ఆలయాలకు చెందిన 12 మంది దేవతామూర్తుల నమూనాలను ఒకే చోట ప్రతిష్టించారు... మంత్రి నారాయణ దేవతామూర్తులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు..సంప్రదాయబద్ధంగా గొబ్బెమ్మల నిమజ్జనోత్సవంలో మంత్రి పాల్గొన్నారు

❖ చిన్నారులతో కలిసి మంత్రి పతంగులు ఎగరవేసి సందడి చేశారు.

**కళా ప్రదర్శనల కోలాహలం**

పెన్నా తీరంలో తెలుగు సంస్కృతి ఉట్టిపడేలా అనేక ప్రదర్శనలు నిర్వహించారు. జానపదలు తోలుబొమ్మలాట, పులి వేషాలు, బుడబుక్కల, దేవర వేషధారణలు సందర్శకులను కట్టిపడేశాయి. కూచిపూడి, భరతనాట్యం, తప్పెటగుళ్ళు, లంబాడీ, డప్పులు, మార్వాడీ గంజీర ప్రదర్శనలు నేత్రానందం కలిగించాయి హరిబాబు ఖిహాస్యవల్లరిఖి నవ్వులు పూయించగా, సంగీత విభావరి వీనులవిందు చేసింది..

**వేడుకల అనంతరం ..మంత్రి నారాయణ మాట్లాడుతూ**

నెల్లూరు విశిష్టతను చాటిచెప్పారు..“రాష్ట్రమంతా సంక్రాంతిని మూడు రోజులు జరుపుకుంటే. నెల్లూరు వాసులు మాత్రం 4వ రోజు ఏటి పండుగను అదనంగా జరుపుకుంటారని. పెన్నా నదిలో గొబ్బెమ్మల నిమజ్జనం ఇక్కడి ప్రత్యేకత అన్నారు. టూరిజం, మున్సిపల్, రెవెన్యూ, పోలీస్ శాఖల సమన్వయంతో జిల్లా కలెక్టర్ అద్భుతమైన ఏర్పాట్లు చేశారని అభినందించారు..పెన్నా తీరంలో ఘాట్ అభివృద్ధి చేయాలని ఉన్నప్పటికీ, వరదల కారణంగా నది పాయలుగా మారడంతో ప్రస్తుతం సాధ్యపడలేదని తెలిపారు...ఉమ్మడి 13 జిల్లాల సంస్కృతిని ప్రతిబింబించేలా స్టాల్స్, 12 దేవాలయాల నమూనాలు ఏర్పాటు చేయడం సంతోషదాయకమన్నారు..రాష్ట్ర ప్రజలు, ప్రభుత్వం ఆర్థికంగా బాగుండాలని కోరుకుంటున్నట్లు మంత్రి పేర్కొన్నారు.

❖ అద్భుతమైన ఏర్పాట్లు చేసిన మంత్రికి మరియు అధికారులకు నగరవాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు... ఈ కార్యక్రమంలో కమిషనర్ నందన్, నూడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరపు సుబ్బారావు, ఇంచార్జి మేయర్ రూప్ కుమార్ యాదవ్,దీళిశి దీక్ష. మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్ళపాక అనురాధ, మాజీ జడ్పీటీసీ విజేత రెడ్డి,నగర అధ్యక్షుడు మామిడాల మధు,మహిళ అధ్యక్షురాలు కపిరా రేవతి, 53 డివిజన్ కార్పొరేటర్ అస్మా ,స్థానిక టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్పగుడి ఫ్లైఓవర్ పునః ప్రారంభం

## 25 రోజుల్లో రిపేర్ పూర్తి చేసి ప్రజలకు అంకితం



**నెల్లూరు రూరల్ జనవరి 17 ప్రభాత వార్త :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని కీలకమైన అయ్యప్పగుడి ఫ్లైఓవర్ బ్రిడ్జిని రిపేర్ పనులు పూర్తి చేసి తిరిగి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. కేవలం 25 రోజుల్లోనే మరమ్మత్తు పనులను పూర్తిచేసి నేడు కార్పొరేటర్ దుద్దుగుంట శ్రీనివాసులు రెడ్డి ఫ్లైఓవర్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మాట్లాడుతూనియోజకవర్గంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ప్రస్తుతం అయ్యప్పగుడి పరిసర ప్రాంతాల్లో మూడు బాక్స్ కల్వర్టులు, ఒక కిలోమీటర్ మేర డ్రైన్ పనులు చేపట్టామని, వాటిని మే నెలలో పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. ఈ పనులు పూర్తయితే వర్షాకాలంలో నీటి నిల్వలు ఏర్పడకుండా, ముంపు సమస్య పూర్తిగా నివారించవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మూలే విజయభాస్కర్ రెడ్డి, 23వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు మేకల మధు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆరవ శ్రీనివాసులు, టీడీపీ నాయకులు పామూరు సుధాకర్ రెడ్డి, పాతపాటి పులా రెడ్డి, చల్లా సుబ్బన్న, నెల్లిపూడి సుధాకర్, పామూరు మస్తాన్ రెడ్డి, మురళి రెడ్డి, మనోహర్ రెడ్డి, మల్లి, బాబ్జి, సికారి భాస్కర్, రాజా, బాబు నాయుడు, శివ, మమతా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చర్చి అభివృద్ధికి 20 వేలు ఆర్థిక సహాయం



**సీతారామపురం జనవరి 17 ప్రభాతవార్త :** సీతారామపురం మండలంలోని పబ్బులేటిపల్లి గ్రామంలోవున్న చర్చి అభివృద్ధి పనులకు గోనువారిపల్లి గ్రామానికి చెందిన మండల టిడిపి యువనాయకుడు కుర్రా రత్తయ్యాయాదవ్ 20 వేల రూపాయాల నగదును చర్చి నిర్వాహకులకు అందించారు. ఈ సందర్భంగా కుర్రారత్తయ్యను బిషప్ చర్చి నిర్వాహకులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతు సీతారామపురం మండలంలో తమ దృష్టికి వచ్చిన పేదలకు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు పాల్గోన్నారు.

## చేజర్లలలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



**చేజర్ల జనవరి 17 ప్రభాతవార్త :** చేజర్ల బస్టాండ్ సెంటర్‌లో ఆదివారం ఉదయం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలు నిర్వహించనున్నట్లు చేజర్ల మండలం టిడిపి అధ్యక్షులు షేక్ సిరాజుద్దీన్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా బస్టాండ్ సెంటర్‌లో ఉన్న ఎన్టిఆర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీనాయకులు కార్యకర్తలు అభిమానులు నివాళులర్పించి పలు కార్యక్రమాలునిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

## మహిళలకు ఆటల పోటీలు



**సీతారామపురం జనవరి 17 ప్రభాతవార్త :** సంక్రాంతి ఉత్సవాలలో భాగంగా కనుమ సందర్భంగా శుక్రవారం రాత్రి సీతారామపురంలోని రాజుగారి వీధినందు వున్న శ్రీరాముల వారి దేవాలయం వద్ద ఎంపిటిసి ,వైసిపి సీనియర్ నాయకుడు పిసి అల్లూరు రాజు ఆద్వర్యంలో మహిళలకు మ్యూజికల్ చేర్ పోటీలు జరిగాయి. ఈ మ్యూజికల్ చేర్ పోటీలకు మహిళలు ఉత్సా హంగా పాల్గోన్నారు. పోటీలలో గెలుపొందిన విజేతలు అస్మిత, ప్రణవి,ప్రియ వదనలకు రిటైడ్ ఉపాదా ్యయులు పాలగిరి అల్లూరు రాజు, రాజుగారి యూత్ ,పాలగిరి ఆనంద గజపతి రాజులు బహుమతులను అందించారు. ఈకార్యక్రమంలో పిఇటి ఉపాధ్యాయులు రవి, శ్రీహరి, పవన్, నారాయణరాజు, తదితరులు పాల్గోన్నారు.

## మర్రిపాడు మండలంలో మంత్రి పర్యటన నేడే

**మర్రిపాడు, జనవరి17, ప్రభాతవార్త:** రాష్ట్ర దేవాదాయ–ధర్మాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదివారం మర్రిపాడు మండలంలో పర్యటిస్తారని టిడిపి మండల అధ్యక్షుడు దేవరాలయ గంగాధర్ యాదవ్ తెలిపారు. మండలంలోని పొంగూరు గ్రామంలో నిర్మించి ఎన్టిఆర్ విగ్రహాన్ని సాయంత్రం 4గంటలకు ఆవిష్కరిస్తారని, స్థానికంగా నిర్మించిన సిసి రోడ్లను , క్యాటిల్ షెడ్స్‌ను ప్రారంభిస్తారని, ఎన్ఆర్ఇజిఎస్ నిధులు 10లక్షలతో నిర్మించనున్న క్యాటిల్ హాస్టల్స్ నూతన భవనాలకు భూమి పూజ చేస్తారన్నారు. అనంతరం మర్రిపాడు మండల పరిధిలోని ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు చేసిన ఆర్థిక సహాయం చెక్కులను సంబంధించిన లబ్ధిదారులకు పంపిణీ చేస్తారన్నారు. ఈకార్యక్రమంలో మండల కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గంగాధర్ కోరారు.

## నేడు బోగోలు లో స్వర్గీయ ఎన్ టిఆర్ వర్ధంతి

**బిట్రగుంట జనవరి 17 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన బోగోలు లో ఆదివారం కావలి ఎమ్ఎల్ ఏ డివి కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు మాజీ ముఖ్యమంత్రి టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు మండల టీడీపీ కన్వీనర్ ఎం.నాగేశ్వరావు తెలిపారు. ఈ సందర్బంగా అన్నదానకార్యక్రమం చేపడుతునందున పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానసంఘాలవారు పాల్గొని జయప్రదం చేయాలనీ కోరారు.

## ఎన్టీఆర్ వర్ధంతి వేడుకకు ఎమ్మెల్యేరాక



**కొడవలూరు, జనవరి 17 ప్రభాతవార్త :** దివంగత నేత నందమూరి తారక రామారావు 30 వర్ధంతి సందర్భంగా కొడవలూరు మండలం నార్త్ రాజుపాలెం గ్రామంలో జరిగిగే కార్యక్రమానికి తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యురాలు, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి విచేయడం జరుగుతుందని తెలుగుదేశం మండల పార్టీ నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి టిడిపి నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు హాజరై నివాళులర్పించాలని కోరారు.

## వన్ మంత్ వన్ విలేజ్ గ్రామ సభకు 5 అర్జీలు




**విడవలూరు, జనవరి 17 ప్రభాత వార్త :** మండలంలోని వావిళ్ళ గ్రామంలో ఉన్న గ్రామ సచివాలయంలో వన్ మంత్ వన్ విలేజ్ ఫోర్ విజిట్ కార్యక్రమంలో భాగంగా రెండో పరిశీలన గ్రామసభ కార్యక్రమం స్థానిక తహశీల్దార్ కె. చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరిగిన గ్రామ సభకు రైతుల వద్ద నుండి 5 అర్జీలు భూ విస్తర ణం సరిచేయాలని వచ్చినవి వాటిని మండల, గ్రామస్థాయి సర్వేయర్లకు తెలియపరచి సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ అబ్దుల్ సలాం, గ్రామ విఆర్ఓ కుమార్, రైతులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హోరాహోరీగా సాగిన క్రికెట్ పోటీలు



**విడవలూరు, జనవరి17 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో జడ్పీ హైస్కూల్ ప్రాంగణంలో 10వ తేదీ నుండి టోర్న మెంట్ క్రికెట్ పోటీలు విడవలూరు గేమ్ ఛ్నైజర్స్ ఆధ్వర్యంలో నిర్వహి ంచారు. ఈ పోటీల్లో విడవలూరు గేమ్ ఛ్నైజర్స్ మొదటి స్థానం, రామతీర్థం రెండవ, మూడు, నాలుగు స్థానాలు విడవలూరు టీంలు కైవసం చేసుకున్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన జట్లకు ప్రైజ్ మణి మొదటి బహుమతి పసుమర్తి మల్లికార్జున్, రెండవ నక్క విజయ్ కుమార్,మూడు పి. ప్రభావతమ్మ, నాలుగు బద్దిపూడి శ్రీధర్ ల జ్ఞాపకార్థాలతో పసుమర్తి దినేష్, నక్క దినేష్,పి.సురేంద్ర లు అందజేశారు. నాలుగు టీమ్లకు కప్పులను ఎల్లు దయానందం, మామిడి అప్పన్న, పంది రవి జ్ఞాపకార్థాలతో వారి కుటుంబ సభ్యులు బహుకరించారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ నిర్వాహకులు మాట్లాడుతూ క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నామని తెలిసిన వెంటనే దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి బహుమతులను బహుకరించడం సంతోషకరమన్నారు. జరిగిన క్రికెట్ పోటీ లో ఎలాంటి ఇబ్బందులు జరగకుండా సహకరించిన క్రీడాకారులకు ధన్యవాదాలు తెలిపారు.

## 19 నుండి ఉచిత పశువైద్యశిబిరాలు



**సీతారామపురం జనవరి 17 ప్రభాతవార్త :** పశుసంవర్ధక శాఖ ఆద్వర్యంలో సీతారామపురం మండలంలోని సీతారామపురం బసినేని పల్లి పశువైద్యశాలల పరిధిలోని అన్ని గ్రామాలలో 19 నుండి 31 వ తేది వరకు ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించ బడుతాయని పశువైద్యాధికారిణి ఏ అనూషా తెలిపారు. ఈకార్యక్రమంలో పాడి రైతులు ,సన్న జీవాల పెంపకదారులందరు పాల్గోని పశువుల యొక్క అనారోగ్య సమస్యలు తెలియజేసి వాటికి తగు చికిత్సలను పొందాలని కోరారు. పాడి రైతు అవగాహన సదస్సులు చురుకుగా పాల్గోని పశుసంవర్ధక శాఖ తరపున విచ్చేటువంటి సలహాలు సూచనలను పాటిస్తు పాడి పోషణలో మెళుకువలు తెలుసుకోవాలని పాడి పరిశ్రమను పెంపొందించుకొని ఆర్థిక అభివృద్ధి పొందవచ్చునని అన్నారు.

## నేడు నరుకూరులో ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమం



**తోటపల్లి గూడూరు, జనవరి 17, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) వర్ధంతి కార్యక్రమాన్ని రేపు ఉదయం 10 గంటలకు తోటపల్లి గూడూరు మండలంలోని నరుకూరు మండల కార్యాలయం సమీపంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించనున్నట్లు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తోటపల్లి రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించనున్నట్లు ఆయన చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసి, పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానాయకుడి సేవలను ఈ సందర్భంగా స్మరించుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు, అలాగే ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తోటపల్లి రామ్మోహన్ నాయుడు పిలుపునిచ్చారు.

## ఉదయగిరి ఏఎంసీ చైర్మన్ పదవి బీసీకే



**ఉదయగిరి, జనవరి 17, ప్రభాతవార్త :** ఎంతో కాలంగా ఉత్కంఠ నెలకొని ఉన్న ఉదయగిరి ఏఎంసీ చైర్మన్ పదవి పట్ల స్పష్టత వచ్చింది. రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం చైర్మన్ పదవి బీసీ జనరల్ కే ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చినట్లు స్పష్టమైన సమాచారం. కూటమి ప్రభుత్వంలో ఏఎంసీ చైర్మన్ పదవిని బీజేపీ నాయకులు ఆశించడం గతం నుంచి అందరికి తెలిసిందే. అయితే ప్రభుత్వ ఉత్తర్వులను మార్చి బీసీకి చెందవలసిన పదవిని ఓసీ మహిళకు వచ్చే విధంగా పలువురు ప్రయత్నం చేయటం ఈ అంశంపై కొందరు రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించడం జరిగింది. న్యాయస్థానం ఇప్పుడు బీసీ జనరల్ కే చైర్మన్ పదవి ఇవ్వాలని మొదటి సారి చట్టబద్ధంగా ఖరారు చేసిన రోస్టర్ అదేనని ఒక సరి రోస్టర్ ఖరారు అయిన తర్వాత అది ఇష్టారాజ్యంగా మార్చే అధికారం ఎవరికి లేదని మహిళా కోటా పేరుతో కుల రిజర్వేషన్లు తొలగించడం చట్ట విరుద్ధమని న్యాయస్థానం తీర్పునిచ్చినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో చైర్మన్ పదవి మళ్ళీ తెర మీదకి రావడం బీజేపీలో దీర్ఘకాలికంగా కొనసాగుతున్న సీనియర్లకు అవకాశం ఇవ్వాలని పలువురు నాయకులు కోరటం జరుగుతుంది. అయితే కూటమి ప్రభుత్వంలో ఈ చైర్మన్ పదవి ఎవరికి దక్కుతుందో వేచి చూడాల్సిందేనని ఈ ప్రాంత నాయకులు అంటున్నారు.

## ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలను జయప్రదం చేయండి



**వింజమూరు, జనవరి 17, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలను జయప్రదం చేయాల్సిందిగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గూడా నర్సారెడ్డి కోరారు. స్థానిక పంచాయతీ పాత బస్టాండ్ సెంటర్లో తెలుగుదేశం పార్టీ జెండా వద్ద కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరుగు తుందని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ హాజరవుతున్నారని, కావున మండలంలోని తెలుగుదేశం నేతలు, కార్య కర్తలు, ప్రజా ప్రతినిధులు, బూత్ ఇన్‌చార్జిలు, క్లస్టర్ కోఆర్డినేటర్లు, యూనిట్ ఇన్‌చార్జిలు, క్లస్టర్ కో కన్వీనర్లు, అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా ఆయన కోరారు.

## కండలేరులో 61.210 టీయంసీల నీటిమట్టం



**రాపూరు, జనవరి17 ప్రభాతవార్త** మండలంలోని కండలేరు జలాశయంలో శనివారం ఉదయానికి 61.210 టీయంసీల నీటిమట్టం నమోదు అయినట్లు కండలేరు ఎఇ అనీల్ కుమార్ తెలిపారు. సోమశిల, కండలేరు వరద కాలువ ద్వారా 1000 క్యూసెక్కుల నీరు జలాశయంలోకి వస్తుండగా జలాశయం నుండి హైలెవల్ కెనాల్ ద్వారా 100 క్యూ సెక్కులు, లోలెవల్ స్లూయిస్ ద్వారా 100 క్యూసెక్కులు,కండలేరు హెడ్ రెగ్యులేటర్ ద్వారా 1330 క్యూసెక్కుల చోప్పున మొత్తం 1530 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఆయన తెలిపారు.

## కోనలో వైభవంగా పెనుశిల లక్ష్మీనృసింహుని కళ్యాణోత్సవం



**రాపూరు, జనవరి17 ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శనివారం శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి కళ్యాణోత్సవం వైభవంగా నిరవ్హించారు. తెల్లవారుజామున 4.30కి స్వామి వారి మూలమూర్తికి అభిషేకం గోపూజ, పూలాంగి సేవ నిర్వహించారు. ఉదయం 9.30కి స్వామి వారి ఆస్థాన మండపంలో స్వామి వారికి ఉభయ దేవేరులైన ఆధిలక్ష్మీ, చెంచులక్ష్మీ అమ్మవార్లతో వేదపండితులు,వేద మంత్రోచ్ఛరణలతో స్వామివారి కళ్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం స్వామి, అమ్మవార్లను తిరుచ్చిపై వుంచి తిరుచ్చి ఉత్సవం నిర్వహి ంచారు. తదుపరి స్వామి అమ్మవార్లకు సహస్ర దీపాలంకరణ మండపంలో ఊంజల్ సేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన భోజన,వసతి ఏర్పాట్లను ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ సూపరిడెంట్ పాలవల్లి లక్ష్మీ నారాయణ, ఎఇ వినోద్,సిబ్బంది పులగల నరసింహ, వెంకటసుబ్బ య్య, పెంచల స్వామి, హరీష్,తదితరులు పర్యవేక్షించారు. స్వామి వారి పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా ఆలయ ప్రధానార్చకులు గుండ్లూరు రామయ్య స్వామి, పెంచల పెంచలయ్య స్వామి, ముఖ్య అర్చక స్వామి గుండ్లూరు శశి స్వామి, అర్చక స్వాములు మధు స్వామి, వర్ధన్ స్వామి, వెంకట బాలాజీ స్వామి, వినోద్ స్వామి, నాగరాజు స్వామి, సాయి స్వామి తదితరులు నిర్వహించారు.

## నాయి బ్రాహ్మణుల ఆధ్వర్యంలో వైభవంగా శివపార్వతుల కళ్యాణోత్సవం





**రాపూరు, జనవరి17 ప్రభాతవార్త ;** మండలంలోని అకలివలస గ్రామ సమీపంలోని వెలుగోండలలో వెలసివున్న మహిమాన్వితమైన శ్రీశ్రీశ్రీ బుగ్గేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం మాసశివరాత్రి సందర్బంగా నాయిబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణం అత్యంత వైభవంగా శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఇందులో బాగంగా ఉదయం స్వామి వారికి పాలు,పెరుగు,పంచదార,తేనే,నెయ్యి వంటి పంచామృతాలతో పాటు, పలురకాలైన పండ్ల రసాలు, పండ్ల రసాలు, సుగంధ ద్రవ్యాలతో భక్తి శ్రద్దలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం శివపార్వతుల కళ్యాణం వేదపండితుల వేదమంత్రోచ్ఛరణలతో, మంగళవాయిద్యాలతో శ్రాస్తోక్తంగా నిర్వహించారు. ఈ సందర్బంగా నాయి బ్రహ్మణల ఆధ్వర్యంలో నిర్వహించిన వాయిద్యాల మేళా భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పెంచలకోన దేవస్థానం మాజీ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి, రాపూరు మండల తెలుగుదేశం పార్టీ ఆధ్యక్షుడు చెన్ను అశోక్ రెడ్డి, అకలివలస గ్రామ సర్పంచ్ చెన్ను పెంచల రెడ్డి, రాపూరు క్లస్టర్ ఇన్‌చార్జ్ నల్లవడ్ల వెంకటరమణా రెడ్డిలు స్వామి వారిని దర్శించుకోని పూజలు నిర్వహించారు. మద్యాహ్నం నాయిబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున నాయిబ్రహ్మణ సంఘం సభ్యులు, పలుంకాల వాయిద్యకారులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గోన్నారు.

## మెట్ట రవీంద్ర రెడ్డి సహకారంతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు





**వెంకటాచలం జనవరి 17 ప్రబాతవార్త :** మ్తుండల పరిధిలోని ఇడుమేపల్లి పంచాయతీలోనే వడ్డీ పాలెం లో మెట్ట చంద్రశేఖర్ రెడ్డి కుమారుడు మెట్ట చంద్రశేఖర్ రెడ్డి కుమారుడు రవీంద్ర రెడ్డి సహకారంతో ఆరు వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేశామని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. వెంకటాచలం మండలంలో ఒకటి, మనుబోలు మండలంలో ఐదు, వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేశామన్నారు. ప్రజలకు మినరల్ వాటర్ అందించేందుకు సొంత నిధులతో రవీంద్ర రెడ్డి వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రతి గ్రామంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఇప్పటికే కంపెనీ నుంచి 14 వాటర్ ప్లాంట్లు మరో 43 వాటర్ ప్లాంట్ లో ఏర్పాటు చేయబోతున్నామని వెల్లడించారు. సర్వేపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా 111.80 కోట్లతో 428 పనులు మంజూరయ్యాయి అన్నారు. ఒకపక్క అభివృద్ధి మరోపక్క సంక్షేమం చరిత్రలో వెన్నడు లేని విధంగా చంద్రబాబునాయుడు అధికారంలో ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మి సురేంద్ర మండల అధ్యక్షులు రాధారెడ్డి, కృష్ణారెడ్డి, సీనయ్య, ఏడుకొండలు, చెత్తమ్మ, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ఏటి పండుగ

## భక్తులతో కిక్కిరిసిన పెన్నా తీరం

## నేత్ర పర్వంగా ఉత్సవ మూర్తుల దర్శనం



ఫోటోలు : నంద మాల్యాద్రి

## పత్రిక విలేకరి కుటుంబ సభ్యులపై దౌర్జన్యం

**- డీఎస్పీ విచారణ**





**దగదర్తి, జనవరి 17, ప్రభాతవార్త :** మస్తాన్, కుటుంబ సభ్యులపై అల్లరి మూకలు దౌర్జన్యం చేసి భయభ్రాంతులకు గురి చేసిన సంఘటన దగదర్తిలో చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల మేరకు.. దగదర్తి గ్రామంలోని తడకలూరు రోడ్డు వద్ద పత్రిక విలేకరి షేక్ మస్తాన్ భార్య మస్తాన్‌బి ఫార్మసిస్ట్‌గా ఎంఎస్ మెడికల్ దుకాణం నడుపుతున్నారు. శుక్రవారం సాయంత్రం అదే గ్రామానికి చెందిన యువకులు పైడి తరుణ్, మొలతాటి పవన్ కళ్యాణ్‌లు వంశీకి క్రికెట్ ఆడుతూ గాయమైందని చికిత్స చేయమని అడిగారు. చికిత్స చేసేందుకు తగిన పరికరాలు తన వద్ద లేవని వారికి తెలిపారు. వారు ఆ సమయంలో పూర్తిగా మద్యం సేవించి ఉన్నారు. చికిత్స చేయమని అడిగితే లేదంటావా.. నీ సంగతి చూస్తా నీ షాపు లేకుండా చేస్తానంటూ దుర్భాషలాడి భయభ్రాంతులకు గురి చేయడంతో భయపడుతూ తన భర్త మస్తాన్‌కు చెప్పింది. వెంటనే మస్తాన్ అక్కడికి చేరుకుని వారిని సర్దుబాటు చేసి అక్కడి నుంచి పంపించేశారు. మరలా కొంత సమయం తర్వాత పవన్ కళ్యాణ్, మోడే సుమంత్, కాకి వెంకటేష్, బొందు సోమేష్, వారధి తరుణ్‌లు మరో కొంత మంది యువకులతో మెడికల్ దుకాణం వద్దకు వచ్చి దౌర్జన్యం చేస్తూ బయటకి రమ్మని అంతు చూస్తామంటూ మస్తాన్‌ని కుటుంబ సభ్యులను భయాందోళనకు గురి చేశారు. ఇంటి వద్దకు వెళ్లి అక్కడ ఉన్న మస్తాన్ కుమారుడుని బెదిరించి కర్రలతో షాపులో ఉన్న వస్తువులను ధ్వంసం చేసి వీరంగం సృష్టించారు. వారు భయపడి ఇంటి లోపలికి వెళ్లి తలుపు వేసుకున్నారు. గుమ్మగూడగా ఇక్కడి నుంచి బయటకి రావట రెండు రోజులు నీ అంతు తేలుస్తామంటూ మస్తాన్‌ని, అతని కుమారుడిని బెదిరించారు. ఈ ఘటనపై మస్తాన్ వారి కుటుంబ సభ్యులు స్థానిక పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. గత కొంత కాలంగా దగదర్తిలో దాడులకు పాల్పడుతూ కొంత మంది యువకులు పెట్రేగిపో తున్నారు. ఈ ఘటనపై శనివారం కావలి డీఎస్పీ శ్రీధర్ దగదర్తిలోని సంఘటన స్థలానికి వచ్చి విచారణ చేశారు.డీఎస్పీ విలేకర్లతో మాట్లాడుతూ కొంత మంది యువకులు మెడికల్ షాపు వద్ద దౌర్జన్యం చేసి దూషించడం వాస్తవమేనని తెలిపారు. వారిపై ఇప్పటికే కేసు నమోదు చేశామని, మరింత విచారణ చేపట్టి కఠిన శిక్షలు పడేలా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. డీఎస్పీ వెంట కావలి రూరల్ సీఐ పాపారావు, టౌన్ సీఐ గిరిబాబు, దగదర్తి, బిట్రగుంట, జలదంకి ఎస్సైలు జంపాని కుమార్, ప్రభాకర్, లతీపునిసా, పోలీసు సిబ్బంది విచారణలో పాల్గొన్నారు.

## మాజీ సైనికుడు పుప్పాల నరసింహారావు మృతి

**కావలి, జనవరి 17 ప్రభాతవార్త :** కావలి శాంతినగర్ కు చెందిన మాజీ సైనికుడు శ్రీహరికోట విశ్రాంత ఐఎస్ ఆర్ఓ పుప్పాల నరసింహారావు(93) శనివారం నెల్లూరు ప్రైవేటు ఆసుప త్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈయన శ్రీహరికోట షార్‌సెంటర్‌లో ఐఎస్ఆర్ఓగా పనిచేసి సవేలు అందించి ఉన్న తాధికా రుల సహ ఉద్యోగులు మన్ననలు పొందారు. ఆయనకు భార్య నాగ మణి,ఇద్దరు కుమారులు,ముగ్గురు కుమార్తెలు కలరు. స్థానిక ఇండి యన్ రెడ్‌క్రాస్ ఛైర్మెన్ రవిప్రకాష్, జిల్లా రెడ్‌క్రాస్ ఎంసి సభ్యులు కలికి శ్రీహరిరెడ్డి సమక్షంలో ప్రభుత్వ వైద్యశాలకు నేత్రాలను దానంచేశారు. వారి కుమారుడు రమేష్ బాబుకు నేత్రాలయ కార్నియా స్పెషలిస్టు సునీల్ సేకరించి సర్టిఫికెటును అందజేశారు.



## ఎమ్మెల్యే సహకారంతో త్వరలో వాటర్ ప్లాంట్ పునరుద్ధరణ

**- మండల తెలుగు యువత అధ్యక్షులు రాగల శివకృష్ణ**



**ముత్తుకూరు, జనవరి 17, ప్రభాతవార్త :** సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సాకారంతో వాటర్ ప్లాంట్ పునర్ధకరణ పనుల త్వరలో చేపడుతున్నట్లు స్థానిక టిడిపి నాయకులు, తెలుగు యువత మండల అధ్యక్షులు రాగల శివకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పంచాయతీలోని గోపాలపురం లోని రామాలయం పక్కన ఉన్న వాటర్ ప్లాంట్ మరుగున పడి త్రాగు నీటికి ప్రజలు ఇబ్బంది పడుతుండడంతో ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన సానుకూలంగా స్పందించి మరల ఆ వాటర్ ప్లాంట్ పునరుద్దరణ పనులను శరవేగంగా చేపట్టమని ఆదేశించిన్నట్లు తెలిపారు. గ్రామస్తులకు త్వరలో మినరల్ వాటర్ ప్లాంట్ అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

## ఎన్‌టిఆర్ వర్ధంతి నేడే

**ఆత్మకూరు, జనవరి17, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలమేరకు రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామానా రాయ ణరెడ్డి సూచనల మేరకు మాజీముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు వర్ధంతి వేడుకలను ఆదివారం ఆత్మకూరు పట్టణంలోని అన్న క్యాంటీన్ వద్ద కార్యక్రమాన్ని నిర్వహిస్తామని కావున ఆత్మకూరు పట్టణ టిడిపి నాయకులు, కౌన్సిలర్లు , ఎన్‌టిఆర్ అభిమానులు , కార్య కర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఆత్మకూరు పట్టణ టిడిపి అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి కోరారు.

### మునగశెట్టి మనోహర్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి



**ఇందుకూరుపేట, జనవరి 17 ,ప్రభాతవార్త :** కొమరిక గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ఇందుకూరుపేట మండల టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ మునగశెట్టి మనోహర్,హరిబాబుల మాతృమూర్తి లలితమ్మ ఇటీవల మరణించడం పట్ల స్థానిక ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తన్నగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. శనివారం కొమరిక గ్రామంలోని మనోహర్ నివాసానికి చేరుకున్న ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి లలితమ్మ చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం పుత్ర శోకంలో ఉన్న మనోహర్,హరిబాబు,వారి కుటుంబ సభ్యులను ఆమె ఓదార్చారు. కుటుంబ పెద్దను కోల్పోవడం ఎంతో బాధాకరమని,ఆకుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈకార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు యువ నాయకులు దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి,పార్టీప్రముఖులు కోడూరు కమలాకర్‌రెడ్డి,కిషోర్‌బాబు పాల్గొన్నా రు.

### గ్రామస్తుల ఆరోగ్యంపై టీడీపీ నాయకుడు దువ్వూరు మధుసూదన్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ద



**ఇందుకూరుపేట, జనవరి 17, ప్రభాతవార్త :** మండలంలోని నిడుముసలి గ్రామస్తుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, వారి ఇబ్బందులను గమనించిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దువ్వూరు మధుసూదన్‌రెడ్డి ఉదారత చాటుకున్నారు. గ్రామంలో దోమల ఉధృతి పెరిగి, ప్రజలు విష జ్వరాల భారిన పడే అవకాశం ఉందని గుర్తించిన ఆయన, తన సొంత నిధులతో గ్రామం మొత్తం దోమల నివారణ మందు కొట్టించారు. గత కొద్ది రోజులుగా నిడుముసలి గ్రామంలో దోమల బెడద విపరీతంగా పెరిగింది. సాయంత్రం వేళల్లో ప్రజలు కనీసం బయట కూరోచ్చలేని పరిస్థితి నెలకొంది. చీకటి పడితే చాలు దోమల ధాటికి గ్రామస్తులు అల్లాడిపోతున్నారు. ఈ విషయాన్ని గమనించిన గ్రామ సర్పంచ్ దువ్వూరు పావని, టీడీపీ నాయకులు దువ్వూరు మధుసూదన్‌రెడ్డి, ప్రజల ఇబ్బందులను స్వయంగా పర్యవేక్షించారు. ప్రభుత్వ నిధుల కోసం వేచి చూడకుండా తక్షణ ఉపశమనం కోసం మధుసూదన్‌రెడ్డి తన సొంత ఖర్చులతో దోమల మందు స్ప్రే చేయించేందుకు ముందుకు వచ్చారు.

**ప్రతి వీధిలోనూ ఫాగింగ్‌:** శనివారం సాయంత్రం గ్రామంలోని ప్రతి వీధిలో డ్రెయిన్ల వద్ద, మురికి నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో యంత్రాల ద్వారా దోమల నివారణ మందును కొట్టించారు. ఈ సందర్భంగా మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యమే మాకు ముఖ్యం. దోమల వల్ల వచ్చే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల భారిన పడకుండా ఉండాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టాం. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.

**హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులుః** ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించి, సొంత నిధులతో గ్రామానికి మేలు చేసిన దువ్వూరు మధు సూదన్‌రెడ్డిని, సర్పంచ్ దువ్వూరు పావనిని నిడుముసలి గ్రామస్తులు అభినందిస్తున్నారు. నాయకుడంటే సమస్యను చూసి వదిలేయడం కాదని, పరిష్కారం చూపడమని ఆయన నిరూపించారని స్థానికులు కొని యాడారు. గ్రామ ప్రముఖులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## గోనుపల్లిలో మృతురాలి కుటుంబానికి రాజా రెడ్డి ఆర్థిక సాయం



**రాపూరు,జనవరి17ప్రభాతవార్త :** మండలంలోని గోనపల్లి గ్రామంలోని ఎస్‌సీ కాలనీకి చెందిన కుంచం నరసమ్మ శనివారం మృతి చెందిది.విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు ఈగా రాజా రెడ్డి మృతురాలి నివాసానికి వెళ్లి ఆమె మృత దేహన్ని సందర్శించి నివాళుల ర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించి మృతురాలి అంత్యక్రియల నిమిత్తం రూ. 5వేల నగదు ఆందజేశారు.గ్రామంలో పేదవారు మృతి చెందితే వారి అంత్య క్రియల నిమిత్తం నగదు సాయం చేయడంతో పాటు, కాలనీలలో రోడ్లకు తన సోంత నిధులతో మరమత్తులు నిర్వహిస్తూ రాజా రెడ్డి ప్రజల మన్ననలు పోందుతున్నారు.

## వినియోగదారులకు గ్యాస్ వాడకంపై అవగాహన




**కోట, జనవరి 17 ప్రభాతవార్త :** కోట మండలం మద్దాలి గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా డిఆర్ హెచ్‌పి గ్యాస్ ఏజన్సీ వారు ఎఆర్‌బి మేళా శనివారం నిర్వహించారు. గ్యాస్ వాడకంతో పాటు జాగ్రత్తలు వివరించారు. గ్యాస్ వినియోగపు నాణ్యతకు ఉపయోగపడే వస్తువులు హెచ్‌పి కార్పొరేషన్ వారిచే అప్రూవల్ పొందిన ఎల్‌పిజి స్టౌలు, లైటర్లు, హోస్ పైపులు, సిలిండర్ల కింద పెట్టే ట్రాలీలపై అవగాహన కల్పించారు. ఈ వస్తువులు బజారులు నాణ్యత గలవి దొరకవని, కేవలం గ్యాస్ ఏజన్సీలో మాత్రమే లభిస్తాయని తెలియజేశారు. వినియోగదారులు ప్రతి ఐదేళ్లకోసారి గ్యాస్ పైపు మార్చుకొని ప్రమాదాల నివారణకు పాటుపడాలని సూచించారు.

## విద్యార్థులకు నోట్‌బుక్కులు, పెన్నులు బహుకరణ



**కావలి, జనవరి 17 ప్రభాతవార్త :** సంక్రాంతి పండగ సందర్భంగా పట్టణంలోని 36వ వార్డు చెరువు సంఘంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పరుగు పందెంలో పాల్గొన్న విద్యార్థులకు శనివారం డివైఎఫ్ఐ నాయకులు నోట్‌బుక్కులు, పెన్నులను బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ పట్టణ ఉపాధ్యక్షులు వై.క్రిష్ణమోహన్ మాట్లాడుతూ విద్యార్థుల చైతన్యం పెంచేందుకు ఆటల పోటీలను నిర్వహి స్తున్నామని తెలిపారు. ఇలాంటి ఆటల పోటీల పాల్గొనడం వల్ల సృజనాత్మకత పెరుగుతుందని తెలిపారు. విద్యార్థులు చక్కగా చదువుకొని ఎక్కవ మార్కులు సాధించాలని కోరారు. మంచి అలవాట్లను అలవ ర్చుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో సిఐటియు నాయకులు మేడా వెంకటేశ్వర్లు, సిపిఎం నాయకులు పి.పెంచలయ్య, బి.క్రిష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## కోట మండలంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం




**కోట, జనవరి 17 ప్రభాతవార్త :** కోట మండలం కొక్కుపాడు, వంజివాక గ్రామాల్లో శనివారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యవసాయ విస్తరణ అధికారి సాయికుమార్, విఎఎలు సుబ్రహ్మణ్యం, రాజశేఖర్ పాల్గొని రైతులకు, సూచనలు సలహాలిచ్చారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వరిలో ఉల్లికోడు సమస్య అధికంగా ఉందని రైతులు తెలియజేశారు. దీని నివారణ చర్యగా ఫిప్రోనిల్ గ్రానూల్స్ ఎకరాకి 8 నుంచి 10 కేజీలు వాడుకోవాలని అధికారులు సూచించారు. లేదా క్లోరోఫైరిపోస్ 50 శాతం ఈసీ 2.5 ఎంఎల్ లీటరుకు పిచికారి చేసుకోవాలని సూచించారు.

## సముద్రంలో నీట మునిగి మృతి చెందడం బాదాకరం



**కావలి, జనవరి 17 ప్రభాతవార్త :** కావలి నియోజకవర్గ పరిధిలోని అల్లూరు మండలం ఇసుకపల్లి సముద్ర తీర ప్రాంతంలో నలుగురు విద్యార్థులు నీటమునిగి మృతి చెందడం బాదాకరమని నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి శనివారం విచారం వ్యక్తం చేశారు. సంక్రాంతి పర్వదినంన సంతోషంగా గడిపేందుకు సముద్ర తీరానికి వచ్చిన నలుగురు విద్యార్థులు మృతి చెందడం అత్యంత బాధాకరమని తెలిపారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ విషాదరక సమయంలో ఆ భగవంతుడు వారి తల్లిదండ్రులకు, కుటుంబసభ్యులకు మనోధైర్యాన్ని ఇవ్వాలని ఆ కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుని అండగా నిలవాలని కోరారు.

## యూరియా సరఫరా చేయాలంటూ ఆందోళనకు దిగిన రైతులు



**ఉదయగిరి, జనవరి 17, ప్రభాతవార్త :** ఉదయగిరి మండలం తిరుమలాపురం పంచాయతీ గుడినరవ గ్రామానికి చెందిన రైతులు శనివారం ఉదయగిరి వ్యవసాయ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వారం రోజులుగా తాము యూరియా కోసం తిరుగుతున్న అందక ఇబ్బందులకు గురవుతున్నామని రైతులు వాపోయారు. యూరియా కోసం ఉదయగిరికి రాగా స్టాక్ అయిపో యింద ంటూ అధికారులు సమాచారం ఇవ్వడంతో ఈ పరిస్థితి నెలకొన్నదని వాపోయారు. తమ పంచాయతీకి సంబంధించిన తిరుమలాపురం సచివాలయంలో యూరియా నిల్వలు ఉంచితే అవసరమైనప్పుడు రైతులు తీసుకెళ్తారని తెలిపారు. యూరియా కోసం చెప్పాల్సిన ఓటీపీలు సిగ్నల్ అందక అవస్థలు పడుతున్నామని అలాగే తమ బయోమెట్రిక్ పనిచే యకపోవడంతో తీవ్ర ఇబ్బందులు గురవుతున్నామన్నారు. బయోమెట్రిక్ ఎలా చెప్పాలో కూడా మాకు తెలియదని అదే మా సచివాలయంలో అయితే తెలిసిన వాళ్ళ చేత చేయిస్తామని అన్నారు. 200 బస్తాలు యూరియా వచ్చిందని ఇప్పటికే 200 మంది క్యూలో ఉన్నారని ఒక రైతుకు ఒక బస్తా వంతున వస్తుందని ఆ బస్తాలు ఇంటికి చేరే లోపల బాడుగులు ఎక్కువవుతున్నాయని అదేదో మా సచివాలయంలో అయితే బాడుగ తప్పతోందని రైతులు వాపోయారు.

## ఏపీఈఆర్సి నిబంధనలకు అనుగుణంగా ప్రజాభిప్రాయసేకరణకు అన్ని డివిజన్లో ఏర్పాట్లు పూర్తి




**నెల్లూరు, జనవరి 17, ప్రభాతవార్త-వైద్యం :** ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్సి) 2026-27 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర విద్యుత్ సంస్థలు(ఎపి ఎస్పీడిసియల్, ఎపి సీపీడిసియల్, ఎపి ఈడిసియల్) ప్రతిపాదించిన వార్షిక ఆదాయ అవసరాల నివేదికపై జనవరి 20 వ తేదీన తిరుపతి లోని ఏపీ ఎస్పీడీసీఎల్ కార్యాలయంలో, 22,23 తేదీల్లో విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో, 27న కర్నూలు లోని ఏపీఈఆర్సి కార్యాలయంలో ఎపిఈఆర్సి చైర్మన్ పి.వి.ఆర్.రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతుంది. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టనుందని జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ కె.రాఘవేంద్రం తెలిపారు ప్రజాభిప్రాయ సేకరణ ప్రతిరోజు ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు తిరిగి మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు షెడ్యూల్ ప్రకారం ఏపీఈఆర్సి వారు విచారిస్తారని తెలిపారు. జిల్లా ప్రజలు తమ అభిప్రాయాలు తెలుపుటకు జిల్లా విద్యుత్ శాఖ కేంద్రమైన విద్యుత్ భవన్ నందు మరియు జిల్లాలోని అన్ని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయాల్లోనూ ఏర్పాట్లు పూర్తి చేసివున్నామని తెలిపారు.నెల్లూరు టౌన్, నెల్లూరు రూరల్ డివిజన్ లు విద్యుత్ భవన్ లో జరుగుతాయని, కావలి, కోవూరు, ఆత్మకూరు డివిజన్ లు వారి డివిజన్ కార్యాలయం లో జరుగుతాయి అని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని విద్యుత్ టారిఫ్ పై తమ అభిప్రాయాలు తెలపాలని ఎస్.ఈ. కోరారు అభిప్రాయాలు తెలుపు వారు జనవరి 20 తిరుపతిలో, జనవరి 22,23 తేదీలల్లో విజయవాడ లో కానీ, 27 వ తేదీ కర్నూలు లో కానీ డైరెక్ట్ గా పాల్గొని అభిప్రాయాలు తెలుప వచ్చని లేదా నెల్లూరు టౌన్, రూరల్ డివిజన్ లకు చెందిన వారు విద్యుత్ భవన్ లో ఆత్మకూరు, కావలి, కోవూరు డివిజన్ వారు వారి డివిజన్ కేంద్రాలలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన వచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దలచినవారు ముందుగానే తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. పేర్లు నమోదు చేసుకొని వారు కూడా విద్యుత్ నియంత్ర మండలం అనుమతితో అభిప్రాయాలను తెలియజేయవచ్చు అన్నారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణ వీక్షించేందుకు వీలుగా ప్రత్యక్ష ప్రసారం చేయనున్నట్లు తెలియజేశారు. ఈరోజు ముందస్తు ఏర్పాటు కార్యక్రమం లో భాగంగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ బాలచంద్ర, శ్రీధర్, లక్ష్మీనారాయణ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మునీంద్ర అసిస్టెంట్ ఇంజనీర్స్ నరసింహారావు సుబ్రమణ్యం టెలికాం సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా అన్నదానం




**కోవూరు జనవరి 17 ప్రభాతవార్త :** కోవూరులోని ప్రధాన రహదారిలో వెలసి ఉన్న శ్రీ చెన్నకేశవ స్వామి దేవస్థానం ప్రాంగణంలో సంక్రాంతి ఉత్సవాల ముగింపు సందర్భంగా శనివారంఆలయంలో పడుగుపాడు సహకార సొసైటీ సీఈవో గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భారీ స్థాయిలో అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ సీఈవోను ఆలయ మర్యాదలతో స్వాగతించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ నాగారెడ్డి శ్యాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ సొసైటీ సీఈవో గోవర్ధన్ రెడ్డి గత మూడు సంవత్సరాలుగా క్రమం తప్పకుండా ఈ ఆలయానికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు దారా విజయబాబు కోవూరు నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి నిర్వాహకులు రమేష్ ప్రసంగించారు.

## గాలిపటం ఎంత పని చేసింది నాలుగు గంటల పాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం



**కోవూరు జనవరి 17 ప్రభాతవార్త :** పిల్లలు ఆడుకునే గాలిపటమే కదా అనుకుంటే పొరపాటే... ఆ గాలిపటమే శనివారం 33 11 కేవీ విద్యుత్ లైన్ లో ఇరుక్కుని నాలుగు గంటల పాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగించేలా చేసింది ఒకవైపు ట్రాన్స్కొ అధికారులు గాలిపటాలు వేసే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ముందుగా హెచ్చరించిన ఫలితం లేకపోయింది ఈ కారణంగా శనివారం కోవూరు మండలంలో దాదాపు నాలుగు గంటల పాటు విద్యుత్ సరఫరాలేక ప్రజలు వివిధ శాఖల అధికా రులు అల్లాడిపోయారు పాటూరు రోడ్ లోని 33 11 కె.వి విద్యుత్ వేరుకు గాలిపటం ఇరుక్కునిపోయి ఈ దుస్థితి ఏర్పడింది సమాచారం తెలుసుకున్న ట్రాన్స్కొ డిఇ మధుసూదన్ రెడ్డి ఏఈలు మునిరాజా గిరిధర్ ట్రాన్స్కొ సిబ్బంది యుద్ధపాతిపదికన విద్యుత్ సరఫరా అందించేందుకు తగు చర్యలు చేపట్టారు నాలుగు గంటల పాటు ప్రజలు పూర్తిస్థాయిలో అల్లాడిపోవడం ఘమనార్హం .

## మృతుల కుటుంబాలను ఓదార్చిన మాజీ మంత్రి ప్రసన్న



**కోవూరు జనవరి 17 ప్రభాతవార్త :** వైసిపి వాలంటరీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి కే ప్రసాద్ మాతృ మూర్తి యశోదమ్మ ఇటీవల మృతి చెందారు ఈ మేరకు కుటుంబ సభ్యులను మాజీ మంత్రి రాష్ట్ర వైసీపీ పిఎసి సభ్యులు ప్రసన్న కుమార్ రెడ్డి శనివారం పరామర్శించారు ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి తన సానుభూతి తెలియజేశారు అదేవిధంగా మోడీ గుంట గ్రామ సర్పంచ్ వెంకట రమణారెడ్డి ఇటీవల మృతించడంతో శనివారం వారి కుటుంబ సభ్యులు కూడా ప్రసన్నకుమార్ రెడ్డి పరామర్శించి తన సానుభూతితెలియజేశారు వీరితో పాటు పడుగుపాడు సర్పంచ్ వైసీపీ సీనియర్ నాయకులులక్ష్మీ నారాయణ ఇటీవల మృతి చెందారు ఈ మేరకు వారి కుటుంబ సభ్యులను కూడా హోదార్చి తన సానుభూతి తెలియజేశారు ఈ కార్యక్రమాన్ని వెంట వైసీపీ రాష్ట్ర కార్యదర్శి వీరి చలపతిరావు వైసిపి వాలంటరీ భాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాటంరెడ్డి దినేష్ రెడ్డి జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి రామిరెడ్డి మల్లికార్జునరెడ్డి రైతు భాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మావులూరు వెంకటరమణారెడ్డి జిల్లా రైతు విభాగంఅధ్యక్షులు శివుని నరసింహారెడ్డి సీనియర్ పార్టీ నాయకులు కలవబాల శంకర్ రెడ్డిమండల పార్టీ అధ్యక్షుడు అత్తిపల్లి అనుప రెడ్డి ఇంటిలెక్చువల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపిరెడ్డి భాస్కర్ రెడ్డి ఎంపీటీసీ సభ్యులు విజయసేనారెడ్డి గంగవరం సర్పంచ్ లక్ష్మి కుమారి తదితరులు ఉన్నారు

## మైనారిటీ నేత, మిత్రుడు జాఫర్ షరీఫ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం తీవ్రంగా నన్ను కలిచివేసింది



**నెల్లూరు, జనవరి 17, ప్రభాతవార్త-వైద్యం :** అధికారంలోకి వచ్చి దాదాపు రెండేళ్లు అవుతున్నా సొంత అవ సరాలు, వ్యక్తిగత పనుల మీద జాఫర్ షరీఫ్ మమ్మల్ని ఏనాడు కలవలేదు.జాఫర్ షరీఫ్ అంతి మయా త్రలో పాల్గొని, తెలుగుదేశం పార్టీకి చేసిన సేవలకు గౌరవసూచకంగా వారి పాడె (జనాజ)ను మోసిన బీద రవిచంద్ర బీద రవిచంద్ర MLC, టీడీపీ జిల్లా అధ్యక్షులు, నెల్లూరు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మైనారిటీ నేత జాఫర్ షరీఫ్ పార్థివదేహానికి టీడీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు, శాసనమండలి సభ్యులు బీద రవి చంద్ర నివాళులు అర్పించారు.అనంతరం వారి అంతిమయాత్రలో పాల్గొని,తెలుగుదేశం పార్టీకి వారు చేసిన సేవలకు గౌరవసూచకంగా వారి పాడె(జనజా)ను మంత్రి నారాయణ,అబ్దుల్ అజీజ్, జెడ్ శివ ప్రసాద్ ,రూప్ కుమార్ యాదవ్ లతో కలిసి బీద రవిచంద్ర తమ భుజస్కందాలపై మోశారు.బీద మాట్లాడుతూ పాతికేళ్ల రాజకీయ జీవితంలో ఉన్నది ఏ పార్టీ అయినా, ఆ పార్టీ అధికార పక్షమైనా. ప్రతిపక్షమైనా.జాకీర్ నిలిచింది ప్రజల పక్షమే,ప్రజా సమస్యల పైనే.ఏం చేస్తే ముస్లిం సామాజికవర్గానికి మేలు చేకూరు తుంది. పథకాల్లో ఏం మార్పులు చేస్తే వారికి ప్రయోజనం చేకూరుతుందో వివరిస్తూ ప్రభుత్వానికి, ముస్లిం సామా జికవర్గంకు మధ్య జాకీర్ వారధిలా నిలిచారు.నాలుగురోజుల క్రితం కూడా జాకీర్ నన్ను కలిసి సమ యం కోరారు, పెద్ద పండుగ తర్వాత జనవరి 17 న కలుద్దామని అనుకున్నాం, కానీ అదే రోజు వారికి వీడ్కోలు పలకడం దుఃఖాన్ని మిగిలించింది. వక్ఫ్ బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ కలిసినా,నన్ను కలిసినా అభివృద్ధి గురించే చర్చించేవారు జాకీర్. వారి మరణం మంత్రి నారాయణ, తెలుగుదేశం పార్టీకే కాదు మాకు వ్యక్తిగ తంగా తీరని లోటు. జరిగిన దుర్ఘటన గురించి ముఖ్యమంత్రి చంద్రబాబుదృష్టికి మంత్రి నారాయణ తీసు కెళ్లడం, జాకీర్ కుటుంబ సభ్యులను వారు పరామర్శించడం జరిగింది.ప్రజల కోసం,ముస్లిం సామాజి కవర్గం కోసం, పార్టీ బలోపేతం కోసం అవిశ్రాంతంగా శ్రమించిన జాకీర్ కుటుంబానికి తెలుగు దేశం పార్టీతో పాటు వ్యక్తిగతంగా మేము అండగా నిలుస్తాం. జాకీర్ ఆలోచనలు,ఆశయాలు,లక్ష్యా లను తోటి ప్రజా ప్రతినిధుల సహకారంతో సాధిస్తాం, ముస్లిం సామాజికవర్గం అభ్యున్నతితో వారికి ఘననివాళి అర్పిస్తాం. ఈ విషాదం నుండి కోలుకునే మనోధైర్యం వారి కుటుంబ సభ్యులకు ప్రసాదించాలని భగవం తుణ్ణి కోరుకుంటున్నాను.

## జాకీర్ మృతికి ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి సంతాపం



**నెల్లూరు, జనవరి 17, ప్రభాతవార్త-విద్య :** ఒంగోలులో రోడ్డు ప్రమాదానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నెల్లూరు నగరానికి చెందిన మైనారిటి నాయకులు మహ్మమద్ జాఫర్ షరీఫ్(జాకీర్) మృతి చెందటం అత్యంత బాధాకరమని తూర్పురాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడారు. చిన్న వయస్సులోనే జాకీర్ మృతి చెందటం విచారకరమన్నారు. రాజకీయాల్లో చురుగ్గా ఉంటూ ఉన్నత స్థాయికి చేరుకోవాల్సిన జాకీర్ ఇలా అర్ధాంతరంగా మృతి చెందిడటం దురదుష్టకరమని, జాకీర్ మృతికి తన సంతాపాన్ని తెలియజేస్తూ వాకి కుటుంబానికి మనోధైర్యాన్ని ఇవ్వాలకి ఆ బగవంతుడిని కోరుకుంటున్నామని తెలి పారు.అలాగే తాను వ్యక్తిగతంగా అందుబాటులో లేకపోవటంతో జాకీర్ అంత్యక్రియల్లో పాల్గొనే అవకాశాన్ని కోల్పోవటం తమను కలచివేస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు.

## గ్యాస్ వినియోగంల నాణ్యత కల్గిన వస్తువులు వినియోగించాలి



**రాపూరు,జనవరి17ప్రభాతవార్త :** గ్యాస్ వినియోగ దారులు గ్యాస్ వాడకంలో నాణ్యత కలిగిన వస్తువు లనే వినియో గించాలని రాపూరులోని శ్రీనివాసా హెచ్‌పి గ్యాస్ ఏజన్సీ నిర్వాహకులు కోరారు. శని వారం రాపూరులోని స్టేట్ బ్యాంకు ముందు బాగాన గ్యాస్ వినియోగంపై వినియోగదారులకు అవగాహనా కార్య క్రమం గ్యాస్ ఏజన్సీ ఆధ్వర్యంలో నిర్వహి ంచారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్యాస్ వినియో గంలో గ్యాస్ కార్పొరేషన్ అప్రువల్ పొందిన ఎల్పీజీ స్టవ్‌లు, లైటర్స్, హౌస్ పైపలు వాడాలన్నారు. ఈ వస్తువులు కేవలం ఏజన్సీలలో మాత్రమే లభ్యమైతాయాన్నారు. వీటినీ వాడటం ద్వారా గ్యాస్ ద్వారా సంబవించే ప్రమాదాలను నివారించవచ్చని వారు తెలిపారు. ప్రతి వినియోగదారుడు ప్రతి రెండు సంవత్సరాలకు ఒక సారి గ్యాస్ పైపును మార్చు కోవాలన్నారు.ఈ కార్యక్రమంలో రాపూరు గ్యాస్ ఏజన్సీ సిబ్బంది గంగోడి కిశోర్,వెలుగోటి శ్రీకాంత్‌రెడ్డి, కలువాయి,సైదాపురం,మనుబోలు,చిత్తలూరు, గ్యాస్ ఏజన్సీ నిర్వహకులు, సివిల్ సప్లయిస్ సిబ్బంది వున్నారు.

## ఆర్‌ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయండి



**వింజమూరు, జనవరి 17, ప్రభాతవార్త :** ఉదయగిరి, ఆత్మకూరు నియోజకవర్గాలకు చెందిన దేశంలోని వివిధ ప్రాంతాలలో పని చేస్తున్న సంఘ పరివార్(ఆర్‌ఎస్ఎస్, ఏబీవీపీ) కార్యకర్తల ఆత్మీయ సమావేశం సంక్రాంతి సందర్భంగా వింజమూరులో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్‌ఎస్ఎస్ సీనియర్ ప్రచారక్ వీర దిమ్ము కొండారెడ్డి మాట్లాడుతూ 1925 లో ప్రారంభించిన రాష్ట్రీయ స్వయం సేవక సంఘ నేడు 2025 లో శతాబ్ది ఉత్సవాలను జరుపుకుంటుందని, ఈ సందర్భంగా దేశంలోని 140 కోట్ల మందికి కూడా కుటుంబ సౌభ్రాతృత్వం, పర్యావరణ పరిరక్షణ, సామాజిక సమరసత, స్వదేశీ వస్తువుల వినియోగం, ప్రభుత్వ చట్టాలు, పౌర విధులు పాటింపు వంటి పంచ పరివర్తనాల గురించి స్వయం సేవకులు ప్రతి ఇంటికి కూడా స్వయంగా వెళ్లి వాటి విశిష్టతను తెలియజేయాలని తద్వారా భారతదేశాన్నిశక్తివంతమైన దేశంగా తయారు చేసే దానికి సంఘ స్వయం సేవకులు కృషి చేయాలని పేర్కొన్నారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర సంఘటన కార్యదర్శి సుమన్ మాట్లాడుతూ ఉదయగిరి ఆత్మకూరు నియోజకవర్గాలకు చెందిన అనేక మంది విద్యార్థులు ఏబీవీపీలో పూర్తి సమయ కార్యకర్తలుగా పని చేసే విద్యార్థి పరిషత్ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని ప్రస్తుతం విజయవాడలో నూతనంగా నిర్మిస్తున్న నూతన కార్యాలయ నిర్మాణానికి తమ వంతు సహాయం చేయాలని పేర్కొన్నారు. ఏబీఆర్ ఎస్ ఎం రాష్ట్ర అధ్యక్షులు ఏబీవీపీ పూర్వ జాతీయ కార్యవర్గ సభ్యులు ప్రొఫెసర్ వైవి రామిరెడ్డి మాట్లాడుతూ మెట్ట ప్రాంతాలైన ఆత్మకూరు ఉదయగిరి నియోజకవర్గాలలో గ్రామ స్వరాజ్యం కొరకు పల్లెలలో కనీస వసతుల కొరకు సంఘ పరివార్ చెందినటువంటి కార్యకర్తలు కృషి చేయాలని పేర్కొన్నారు.మనం ఏ ప్రాంతాలలో నివసిస్తు న్నప్పటికి మన సొంత గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలలో భాగస్వామ్యం కావాలని తెలియజేశారు.ఈ ఆత్మీయ సమ్మేళనంలో ఆర్‌ఎస్ఎస్ ప్రచారకులు లక్ష్మణ్,ఆదినారాయణ, శ్రీనివాసులు, శ్రీరామ్ చిన్న,సంఘ పరివార్ కార్యకర్తలు తిప్పిరెడ్డి భాస్కర్‌రెడ్డి,రవి,చల్లా కౌశిక్ యాదవ్,కందల మధుసూదన్‌రెడ్డి,నీలంశివరామకృష్ణ, జగదీష్, రమేష్ నాయుడు, భాష్యం కృష్ణవేణి తదితరులు 75 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## నీటి లీకేజీ ఆగేలా పనులను చేపట్టాలని అధికారులను ఆదేశించిన కమిషనర్

**నెల్లూరు కార్పోరేషన్, జనవరి 17 ప్రభాతవార్త :** నెల్లూరు నగరం రామలింగాపురం అండర్ బ్రిడ్జి ప్రాంతంలో లీకేజీల ద్వారా నీరు విడుదల ఆపుతూ రోడ్డుపై చేరి ఉండటాన్ని గమనించి కమిషనర్ అందుగల కారణాలను అధికారులను అడిగి తెలుసుకొని యుద్ధ ప్రాతిపదికన చర్యలతో నీటి లీకేజీను ఆపేలా పనులను చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను కమిషనర్ అదేశించారు. నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ.నందన్ పారిశుద్ధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక రామలింగాపురం అండర్ బ్రిడ్జి ప్రాంతంలో ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలసి శనివారం పర్యటించారు. నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శేషగిరావు, సిబ్బంది పాల్గొన్నారు.



## వైభవంగా పల్లకి సేవ

**కోవూరు,జనవరి 17 ప్రభాతవార్త :** కోవూరు లోని స్థానిక వీరాంజనేయ స్వామి దేవస్థానంలోశనివారం ప్రాతః:కాలమునే స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగ రాజాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయంలో పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమాలను కన్నుల పండువగా చేపట్టారు. . రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకుమార్ స్వామి, ఫణీంద్రస్వామి, తదితరులు ఉన్నారు.






## వధువరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యేలు ప్రసన్నకుమార్‌రెడ్డి,విష్ణువర్ధన్‌రెడ్డి

**బుచ్చి జనవరి 17 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డి పాళెం మున్సిపాల్టీలోని వైసిపి టౌన్ అధ్యక్షులు షేక్ షాహుల్ సోదరుడు వవ్వేరు బ్యాంకు మాజీ వైస్ చైర్మన్ షేక్ షఫి కుమారుడు షేక్ షాహిర్ హజీరతస్సు మ్మల రిసెప్షన్‌లో మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి నూతన వధువరులకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మాజీ శాసనసభ్యులు కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి కూడా వధువరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, వైసిపి ప్రజా ప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.



## మెథడ్స్ కోచింగ్ సెంటర్ నందు డీఎస్‌సి విజేతల అభినందనలు

**కావలి, జనవరి 17 ప్రభాతవార్త :** కావలి మెథడ్స్ కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో 2025 డిఎస్‌సిలో పోస్టులు సాధించిన 173మంది ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు మెథడ్స్ కోచింగ్ సెంటర్ ఆడిటోరియంలో శనివారం అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మెమెంటోలు అందజేసి శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కోచింగ్ సెంటర్ డైరెక్టర్ ఐ.శ్రీలక్ష్మి శ్రీనివాసులు మాట్లాడుతూ ఏటా డిఎస్‌సిలను రిలీజ్ చేస్తున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. డిఎస్‌సిలో సెకండ్‌గ్రేడ్, స్కూల్ అసిస్టెంట్లు విభాగాలలో 60శాతం సక్సెస్ రేట్‌తో 173మంది ఉపాధ్యాయ ఉద్యోగాలు సాదించిన సందర్భంగా మెథడ్స్ కోచింగ్ సెంటర్ ప్యాకల్టీని అభినందించారు. అనంతరం ఉపాధ్యాయులు రమణ, రమేష్‌లు మాట్లాడుతూ గత 20ఏళ్ళుగా సాధారణ వేలాదిమంది ఉపాధ్యాయులుగా తీర్చి దిద్దిన సంస్థ ఈ కోచింగ్ సెంటర్ అని అభివర్ణించారు. ఈ కార్యక్రమానికి సైకాలజీ నిపుణ/లు పి.మల్లికార్జున అధ్యక్షత వహించి మాట్లాడుతూ రాష్ట్రంలో ఈ కోచింగ్ సెంటర్‌లోనే ఎలా అత్యధిక పోస్టులు కైవసం చేసుకుంటుందో వివరంగా పేర్కొన్నారు. ఈ కోచింగ్ సెంటర్ కావలిలో ఉండగా పరిసర ప్రాంత నిరుద్యోగులు వారి తల్లిదండ్రులు చేసుకున్న అదృష్టమని పలువురు ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దాదాపు 300మంది నూతను ఉపాధ్యాయులు, నిరుద్యోగ ఉపాధ్యాయులు, విశ్రాంత ఉపాధ్యాయులు బాలక్రిష్ణయ్య, పి.చెన్నక్రిష్ణయ్య, టి.నరసింహారావు, ఎం.తిరుపతిస్వామి, వి.మాధవరెడ్డి, మోహన్‌రావులుపాల్గొన్నారు.



## ఇద్దరు ముద్దాయిలకు ఐదేళ్ళు జైలుశిక్ష రూ.50వేలు జరిమానా

**కావలి, జనవరి 17 ప్రభాతవార్త :** పరీక్షలలో కాపీకొడుతున్నారనే కారణంగా విద్యార్థిని చితకబాది మృతికి కారకులైన ఇద్దరు ప్రైవేటు ఉపాధ్యాయులకు కోర్టు ఐదేళ్ళు జైలుశిక్ష విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగింది. వివరాలులోకి వెలితే రూరల్ మండలం బైనేటివరపాలెంకు చెందిన మందా చిన్నయ్య ఫిర్యాదు మేరకు పట్టణంలోని వైకుంతపురంలో చేవూరివారితోటలోని శ్రీవిద్యానికేతన్ పాఠశాలలో 2024అక్టోబర్ 11వతేది మద్యాహ్నం పాఠశాలల 5వ తరగతి చదువుతున్న మంద వెంకటసాయిక్రిష్ణ అనే విద్యార్థి క్వార్టర్లీ పరీక్షల సమయంలో కాపీ కొడుతుండగా కౌసల్య అనే ఇన్విజిలేటర్ కమ్ క్లాస్ టీచర్ విద్యార్థినిని కొట్టి మరొక టీచర్ మాధవరావు వద్దకు పంపగా అక్కడ టీచర్లు కౌలస్య మాదవరావు, హెచ్‌ఎం అయ్యన్న, కరస్పాండెంట్ క్రిష్ణలు విద్యార్థిని విచక్షణారహితంగా కొట్టారు. అనంతరం ఆ విద్యార్థి గాయాలుపాలై మృతి చెందాడు. ఈ మేరకు రెండవ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేయడం జరిగింది. నిందితులను పోలీసులు అరెస్టు చేసి కోర్టుకు తరలించారు. తుది విచారణలో నేరం నిరూపణ అవడంతో ఈనెల 16న ఏఎస్‌జె కోర్టు జడ్జి ఎ.గీతావాణి అయ్యన్నకు, కొనంగి కౌలస్యకు ఐదేళ్ళు జైలుశిక్ష, రూ.50వేలు జరిమానాలు విధించడం జరిగింది.

## అశ్రునయనాల మధ్య టీడీపీ నేత జాకీర్ అంతిమ యాత్ర

**నెల్లూరు, జనవరి 17, ప్రభాతవార్త-వైద్యం :** నెల్లూరు నగరంలో విలక్షణ నేతను కోల్పోయామన్న వార్త నగరాన్ని విషాదంలో నింపింది. అజాత శత్రువుగా నిబద్ధత గల నాయకుడిగా పేరుపొందిన టీడీపీ నేత జాకీర్(42,43 క్లస్టర్ ఇన్‌చార్జి) అకాల మరణం నగరాన్ని తీవ్ర విషాదంలో ముంచెత్తింది. విజయవాడ నుండి నెల్లూరుకు వస్తుండగా మేదరమెట్ల వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన మృతి చెందడం పార్టీకి, ముస్లిం మైనార్టీ వర్గానికి తీరని లోటును మిగిల్చింది. శనివారం మధ్యాహ్నం ఖుద్దూస్ నగర్ నుండి ఫతేఖాన్ పేట కలాన్ మస్జీద్ వరకు జరిగిన ఆయన అంతిమ యాత్ర అత్యంత భావోద్వేగాల మధ్య సాగింది.



**అంతిమ ప్రార్థనలు- ప్రముఖులు నివాళి**

తొలుత హోల్తాలిమ్ మస్జీద్‌లో జాకీర్ పార్థివ దేహానికి ముస్లిం సంప్రదాయం ప్రకారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి నారాయణ, ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర, ఇన్‌చార్జి మేయర్ రూప్ కుమార్ యాదవ్, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు అధ్యక్షులు అజీజ్, టీడీపీ నేతలు జెడ్ శివ ప్రసాద్, వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి తదితరులు జాకీర్ పాడె మోసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అంత్యక్రియలు ముగిసే వరకు మంత్రి నారాయణ అక్కడే ఉండి తన ఆత్మీయ నేతకు కడసారి వీడ్కోలు పలికారు.

**నాయకుల భావోద్వేగ ప్రసంగాలుః మంత్రి నారాయణ మాట్లాడుతూ**

జాకీర్ అకాల మృతి నన్ను కలచివేసిందని జెండా వీధిలో ఒక గొప్ప ఆత్మీయ నాయకుడిని కోల్పోయానని, ముస్లిం సమాజ అభివృద్ధి కోసం ఆయన నిరంతరం పరితపించేవారన్నారు. పార్టీ కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం అని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా జాకీర్ కుటుంబానికి భరోసా ఇచ్చారన్నారు. వక్ఫ్‌బోర్డు చైర్మన్ అజీజ్ మాట్లాడుతూ జాకీర్ మృతి ముస్లిం సమాజానికి తీరని లోటని, పెద్ద పదవుల్లో లేకపోయినా, ఈ రోజు ఆయన అంతిమ యాత్రకు తరలివచ్చిన వేలాది మంది జనమే ఆయన వ్యక్తిత్వానికి నిదర్శనం అన్నారు. గతంలో ఆయన పర్యవేక్షించిన స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను మళ్ళీ ఏర్పాటు చేసి, దానికి జాకీర్ పేరు పెట్టాలని మంత్రి నారాయణని కోరానని, అందుకు వారు సానుకూలంగా స్పందించారన్నారు. ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర మాట్లాడుతూ జాకీర్ ఎప్పుడూ సమాజం మేలు కోసమే ఆలోచించేవారు తప్ప, తన వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఏమీ కోరలేదని, ఈనెల 17న నన్ను కలవాలని చెప్పారు. కానీ ఇలా అంతిమ యాత్రలో పాల్గొనాల్సి రావడం దురదృష్టకరం అన్నారు. పార్టీ ఆయన కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. నగర ఇన్‌చార్జి మేయర్ రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ జాకీర్ నా చిరకాల స్నేహితుడని.. ఆయనలోని సేవా భావం మెండుగా ఉండేదన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో రాజకీయ, సామాజిక ప్రముఖులు, వేలాది మంది ప్రజలు పాల్గొని తమ ప్రియతమ నాయకుడికి కన్నీటి వీడ్కోలు పలికారు.

## పలు కుటుంసభ్యులను పరామర్శించిన మన్నెమాల

**కావలి,జనవరి17ప్రభాతవార్త:**కావలి అసెంబ్లీ నియోజ కవర్గ పరిధిలోని అల్లూరు మండలం, ఇసుకపల్లి పంచా యితీ ఎస్‌సి కాలనీలో నివాసముంటున్న అరగల శ్రీను తండ్రి ఇటీవల మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకొన్న మాజీ ఏఎంసి ఛైర్మెన్, నియోజకవర్గ సీని యర్ నాయకులు మన్నెమాల సుకుమార్‌రెడ్డి శనివారం వారి నివాసానికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరా మర్శించి తన ప్రగాడ సానుభూతిని తెలిపారు. అనంతరం ఇసుకపల్లి పంచాయితీ ఇస్లాంపేట గ్రామానికి చెందిన షేక్ మస్తాన్ అనారోగ్యం కారణంగా ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా మన్నమాల సు కుమార్‌రెడ్డి వారి నివాసానికి వెళ్ళిఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు.ఎస్‌సి కాలనీ, ఇస్లాంపేటలోని పలువురు పెద్దలు యువకులు సుకుమార్‌రెడ్డిని కలసి పలు విషయాలను చర్చించడం జరిగింది.



## విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసిన వెటరన్ జర్నలిస్ట్ నాగభూషణం కొప్పోలు

**ముత్తుకూరు, జనవరి 17, ప్రభాతవార్త :** సంక్రాంతి సంబరాల్లో భాగంగా విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన 24 మందికి వెటరన్ జర్నలిస్ట్ నాగభూషణం కొప్పోలు బహుమతులు పంపిణీ చేసారు. ముత్తుకూరు మండలం కృష్ణపట్నంలో సంక్రాంతి పండుగల సందర్భంగా నాలుగు రోజుల పాటు జెడ్పీ హైస్కూల్, ప్రాథమిక పాఠశాల, ప్రైవేటు పాఠశాలలు విద్యార్థులకు ఆటలు పోటీలు నిర్వహించారు. ముఖ్యంగా వాలీబాల్, మ్యూజికల్ ఛైర్, లెమెన్ స్పూన్, స్పీడ్ వాక్, రన్నింగ్ రేస్, సూది దారం, ముగ్గులు పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రితో మాట్లాడి గూడూరుని జిల్లా చేయించండి

**గూడూరు, జనవరి 17, ప్రభాతవార్త :** భారతదేశ మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడుకి ఆంధ్ర సమితి కన్వినర్ కోదూరు మీరారెడ్డి వినతి పత్రం అందజేసారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు జిల్లాల పునర్విభజనలో భాగంగా, ఉమ్మడి మద్రాస్ నుండి అత్యంతప్రాముఖ్యత కలిగిన గూడూరు ప్రాముఖ్యత లేని ప్రాంతంగా మార్చేశారు. ఒకప్పుడు 16 మండలాలు దాదాపుగా 16 లక్షలు జనాభా కలిగిన గూడూరుని జిల్లాగా చేయుటకు తమరు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో మాట్లాడి, గూడూరు ప్రాంతాన్నికాపాడవలసినదిగా కోరడమైనది. గూడూరుని తిరుపతి జిల్లాలో కలిపినందువల్ల, ప్రముఖులు, అధికార యంత్రాగానికి ప్రోటోకాల్ విధులకే సమయం సరిపోతుంది. శాసనసభ సభ్యులకు అధికారులు అందుబాటులో లేని పరిస్థితి పలుమార్లు కనిపించింది. ఇంకా ప్రజలకి ఏమి మేలు జరుగుతుంది. ప్రజలు అధికారులను ఎప్పుడు కలిసి తమ బాధలను తెలుపుతారు. ప్రభుత్వం ఆశించిన పాలన వికేంద్రీకరణ సాధ్యపడదు. పై విషయాలను పెద్దలు తమరు దృష్టిలో ఉంచుకొని, గూడూరు ప్రజలపై దయతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకుని వెళ్లి, ఆయనతో మాట్లాడి గూడూరును జిల్లా చేయించవలసిందిగా ప్రార్థన. ఒకవేళ అలా కాని పక్షంలో గూడూరు నియోజకవర్గ మొత్తాన్ని ఒకే జిల్లాలో చేర్చి గూడూరు నియోజకవర్గ ప్రజలకు న్యాయం చేయగలరని భారతదేశ మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడుని ఆంధ్ర సమితి కన్వీనర్ కోదూరు మీరా రెడ్డి కోరుతున్నారు.



## వైభవంగా పల్లకి సేవ

**కోవూరు, నవంబర్ 17 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో శనివారం పర్వదినం సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లకి సేవ కార్యక్రమాన్ని కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ జక్కంరెడ్డి కృష్ణారెడ్డి, మాజీ దేవస్థాన చైర్మన్ పి. వెంకటేశ్వర్లు, భక్తులు ఉన్నారు.



## పడుగుపాడు సహకార సొసైటీ సేవలు ఎనలేనివి

**కోవూరు జనవరి 17 ప్రభాతవార్త :** రైతులకు ఖాతాదారులకు పడుగుపాడు సహకార సొసైటీ అందిస్తున్న సేవలు ఎనలేనివి అని పిడిసిఎల్ అసిస్టెంట్ మేనేజర్ గురుజి తెలిపారు శాంతినగర్ లో ఉన్న పడు గుపాడు సొసైటీ కార్యాలయాన్ని వీటితోపాటు పెట్రోల్ బంక్ గోదాములను లాకర్లను శని వారం ఆయన ఆప్కాబ్ మేనేజర్ ల తో కలిసి నిషిత పరిశీలన చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సొసైటీ నూరుశాతం కంప్యూటీ కరణపూర్తి చేసుకుని రైతులకు ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తుంది అన్నారు ప్రధానంగా ఇనమడుగు లోని పెట్రోల్ బంక్ ఖాతాదారులకు నాణ్యమైన సేవలు అందిస్తున్నారు అదేవిధంగా సొసైటీ కార్యాలయంలోని లాఖరులతోపాటు బంగారు ఆభరణాలపై రైతులకు ఖాతాదారులకు విరివిగా రుణాలు అందిస్తున్నారని పేర్కొన్నారు ఇటువంటి సొసైటీ అని ఆదర్శంగా తీసుకోవాలన్నారు రానున్న రోజుల్లో ఈ సొసైటీ ద్వారా నాణ్యమైన బియ్యం ఖాతాదాలకు అందించడం గ్యాస్ ఏజెన్సీ, చౌక దుకాణం కూడా అందించేలా ప్రణాళికలు రూపొందించారన్నారు తనను రోజుల్లో ఈ సొసైటీ మరింత లాభాల బాటలో ముందుకు సాగుతుందనిఈ సందర్భంగా ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు సొసైటీలో మరింత మెరుగైన సేవలు అందిస్తున్న సొసైటీ చైర్మన్ నాగరెడ్డి శ్యాంసుందర్ రెడ్డి సొసైటీ సీఈవో గోవర్ధన రెడ్డిలను ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆప్కాబ్ మేనేజర్లు గోపి సాయి హరీష్ దత్త కౌశిక్ హృద్య సొసైటీ ఉద్యోగులు ఉన్నారు .



## దయాకర్ కుటుంబాన్ని పరామర్శించిన వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

**కోవూరు జనవరి 17 ప్రభాతవార్త :** జమ్మి పాలెం నీటి సంఘాల డైరెక్టర్ దయాకర్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు ఈ మేరకు వారి కుటుంబ సభ్యులను శనివారం కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను హోదార్చి తన సానుభూతి తెలియజేశారు ఈ సమయంలోనే గుండె దిట్టవు చేసుకొని ధైర్యంగా ఉండాలని వారిని ఓదార్చారు ఈ కార్యక్రమంలో ఆమె వెంట పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి ఎంపిటిసి సభ్యులు కొల్లారెడ్డి సునీల్ రెడ్డి పార్టీ సీనియర్ నాయకులు బాల రవి ముసలి సుధాకర్ నాగరాజు రవిచంద్ర తదితరులు ఉన్నారు .



## గంధ మహోత్సవంలో పాల్గొన్న ఇంతియాజ్

**నెల్లూరు, జనవరి 17, ప్రభాతవార్త-విద్య :** మండలకేంద్రంలోని ఘుడుంషావలి దర్గా 254 వ గంధం మహోత్సవ కార్యక్రామన్ని శుక్రవారం రాత్రి అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్యఅతిధిగా మదీనా వాచ్ ఏజన్సీస్ గ్రూప్స్ అధినేత షేక్.ఇంతియాజ్‌అహ్మద్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.అనంతరం దర్గాల్లో నూతన వస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు అందరూ కలిసి మెలిసి ఈ గంధోత్సవంలో పాల్గొనటం సంతోషంగా ఉందన్నారు. ఆ అల్లా దయతో జిల్లా వాసులు సుభిక్షంగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో దర్గా అధ్యక్షులు మమ్మమూద్, అజీజ్ దర్గా కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఆకట్టుకొన్న జయం కూచిపూడి నాట్యాలయ విద్యార్థినిలు



**కావలి, జనవరి 17 ప్రభాతవార్త :** ఏపి రాష్ట్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నెల్లూరు పెన్నానది వద్ద ఘనంగా నిర్వహించిన కార్యక్రమాలలో కావలికి చెందిన జయం కూచిపూడి నాట్యాలయ విద్యార్థినిలు లక్ష్మీ సుహిత, వాణి మహిత, నికిత, దేదివ్య నందని, నిషిత, హసిత, తేజశ్వని, ఆరాధ్య ఆనందిత మధురి మేఘశ్రీ, అఖిల్ తమ నృత్య ప్రదర్శనతో అందరిని అలరించి ఎంతగానో ఆకట్టుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఏపి రాష్ట్ర మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖామంరతి పొంగూరు నారాయణ విచ్చేసి నాట్యగురువు గుంటుపల్లి బేబీశ్రీ జాహ్నవిని, విద్యార్థులను అభినందించడం జరిగింది.

## రౌడీ షీటర్ ఆత్మహత్య

**నెల్లూరు క్రైం, జనవరి 17, ప్రభాతవార్త:** వ్యక్తిగత కారణాలతో రౌడీ షీటర్ ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాల్లోకి వెళితే వేదయపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసముండే ప్రేమ్ తేజ్ (30) హత్య కేసులో ముద్దాయిగా ఉన్నాడు. ప్రస్తుతం ఆ కేసు కోర్టులో ట్రైల్ జరుగుతోంది. గత కొన్ని రోజులుగా కుటుంబ సభ్యులతో ప్రేమ తేజ్ తానుకు చనిపోవాలని ఉందని చెబుతూ వస్తున్నాడు. ఇంట్లో వాళ్ళు వారించే ప్రయత్నం చేస్తూ వచ్చారు. శుక్రవారం రాత్రి తన గదిలో ఫ్యానుకు ఉరి వేసుకుని ప్రేమ్ తేజ్ ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే అతన్ని నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం ఉదయం ప్రేమతేజ్ మరణించాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు వేదయపాలెం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు

**వింజమూరు, జనవరి 17, ప్రభాతవార్త :** వింజమూరు మండలం చంద్రపడియ గ్రామంలో సంక్రాంతి పర్వదినాన్ని పురష్కరించుకుని గత కొద్ది రోజులుగా ఉత్సాహభరితంగా సాగిన క్రికెట్ టోర్నమెంట్ నేటితో ఘనంగా ముగిసింది. ఈ క్రీడా పోటీల ముగింపు వేడుకలకు శాసనసభ్యులు కాకర్ల సురేషనముఖ్యఅతిధిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ టోర్నమెంట్ విజేతలకు బహుమతుల ప్రధానం జనవరి 11న ప్రారంభమైన ఈ పోటీల్లో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 14 టీములు ఉత్సాహంగా పాల్గొన్నాయి. హోరా హోరీగా సాగిన ఫైనల్ మ్యాచ్ అనంతరం విజేతగా నిలిచిన జట్టుకు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చేతల మీదుగా ట్రోఫీని అందజేశారు. ప్రథమ బహుమతి విజేతకు రూ.60వేలు నగదు పురష్కారం, ట్రోఫిని అందజేశారు. ద్వితీయ బహుమతి రన్నరప్‌గా నిలిచిన జట్టుకు రూ.30వేలు నగదు బహుమతిని అందజేశారు. వీటితో పాటు ఉత్తమ ప్రతిభ కనపరిచిన క్రీడాకారులకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ మెమోంటోలను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువతలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీసేందుకు,శారీరక దారుఢ్యాన్ని పెంపొందించుకోవడానికి క్రీడలు ఒక అద్భుతమైన వేదిక అని కొనియాడారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి టోర్నమెంట్లు నిర్వహించడం ద్వారా యువతలో క్రమశిక్షణ, ఐక్యత పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ క్రీడల వలన విద్యతో పాటుగా ఉపాధి పొందే అవకావం ఉందన్నారు. ఉన్నత ఉద్యోగాలలో క్రీడల కోట కిందుద్యోగాన్ని పొందే ఆస్కారం ఉందన్నారు. కాబట్టి యువత విద్యతో పాటుగా క్రీడలను కూడా పెంపొందించుకుని నైపుణ్యాన్ని సంతరించుకోవాలన్నారు. గ్రామస్తులు ఇలాంటి పోటీలు నిర్వహించడం శుభపరిణామమన్నారు. ఇంతటి చక్కని క్రీడా పోటీలను ఏర్పాటు చేసిన చంద్రపడియ గ్రామస్తులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమ నిర్వాహకులు కాకునూరి వెంకటకృష్ణారెడ్డి(కేవీ రెడ్డి) మావిళ్ళ వినోద్ కుమార్, మక్కిన రామారావు, ఏనుగంటి శివ, ఎర్ర హరీష్, వారి మిత్రబృందం శక్తివంచన లేకుండా కృషి చేసి ఈ టోర్నమెంట్‌ను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మన్నేటి వెంకటరెడ్డి, మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి, టీడీపీ నాయకులు వనిపెంట వెంకట సుబ్బారెడ్డి, నీటి సంఘం అధ్యక్షులు దొరస్వామి నాయుడు, క్లస్టర్ కో కన్వీనర్ పాములపాటి మాల్యాద్రి, డిప్యూటీ ఎంపీడీవో కొప్పోలు రామారావు,యువ నాయకులు గణపం రామకృష్ణారెడ్డి,ఇతర స్థానిక నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. క్రీడాకారుల కేరింతలు,ఉత్సాహభరిత వాతావరణం మధ్య ఈ టోర్నమెంట్ ముగియడంతో చంద్రపడియ గ్రామంలో సందడి నెలకొంది.



## దో మిత్ర్ కార్టూన్ యానిమేషన్ వీడియో ఆవిష్కరణ : డీఈవో బాలాజీ రావు

**కొడవలూరు, జనవరి 17 ప్రభాతవార్త :** విద్యార్థిని, విద్యార్థులకు ఆరవ తరగతి ఎనిమిదవ పాఠం దో మిత్ర్ కార్టూన్ యానిమేషన్ సులభవంతంగా అర్థమయ్యే వీడియోను జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ బాలాజీ రావు, కావలి, నెల్లూరు, గూడూరు, కందుకూరు ఉప విద్యాశాఖ అధికారుల చేతుల మీదుగా ఆవిష్కరణ చేసినట్లు వీడియో రూపకర్త గుంజి నాగభూషణం పేర్కొన్నారు.ఈ సందర్భంగా డిఇఓ బాలాజీ రావు మాట్లాడుతూ గండవరం ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయులు గుంజి నాగభూషణం రూపొందించిన 5 నిమిషాల నిడివి గల వీడియో విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా కార్టూన్ పాత్రల సహాయంతో కథను వివరించడం జరిగింది.ఆపదలో వున్న సమయంలో విడిచి వెళ్లే మిత్రుల పట్ల అప్రమత్తంగా ఉండాలనే జీవితసత్యం ఇందులో ఇమిడి వుందని ఆయన చెప్పారు. వినూత్న ప్రయత్నాలు విద్యార్థులలో అభ్యసనం పై ఆసక్తిని పెంచుతాయని ఉపాధ్యాయులు సాంకేతిక ను ఉపయోగించి బోధన చేయడం అభినందనీయమన్నారు. జిల్లాలోని హిందీ ఉపాధ్యాయులు నాగ్ క్రియేటివ్ ప్రెసెంట్స్ బ్యానర్ పై యూ ట్యూబ్ ఛానెల్ లో వున్న వీడియోలను వీక్షింపజేయాలని సూచించారు.విద్యార్థులలో ఆలోచనాశక్తి శక్తిని పెంపొందించేలా యానిమేషన్ వీడియోలను రూపొందించిన గుంజి నాగభూషణంను అభినందించారు. మరెన్ని వీడియోలు చేసి హిందీ భాషాభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప విద్యాశాఖ అధికారులు హరిప్రసాద్,యస్.వి.నాయక్,డి.సనత్ కుమార్,పి.పి.నరశింహారావు పాల్గొన్నారు.



## మాతమ్మ గుడికి మాదాసు దంపతులు లక్ష విరాళం

**కలువాయి జనవరి 17 ప్రభాతవార్త :** మండలంలోని కుల్లూరు గ్రామం నందు అరుంధ తీయవాడలోని మాతమ్మ దేవాలయాం పునః నిర్మాణానికి మాజీ శాసన మండలి సభ్యులు మాదాసు గంగాదరం, నళినమ్మ ఆలయ కమీటికి సభ్యులకు లక్ష రూపాయాలు విరాళం అందజేశారు. కమీటి సభ్యులు మాదాసు దంపతులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.



## ఏటి పండగకు పటిష్ట భద్రత

**నెల్లూరు క్రైం, జనవరి 17, ప్రభాతవార్త:** నెల్లూరు నగర పరిధిలో నిర్వహించిన ఏటి పండుగ కు ఎస్పీ అజిత వేజండ్ల ఆదేశాల మేరకు పటిష్ట భద్రతా ఏర్పాట్ల నడుమ ప్రశాంతంగా, పగడ్బందీగా నిర్వహించబడింది. నగర డిఎస్పీ దీక్ష పర్యవేక్షణలో ప్రజల భద్రతకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తూ ముందస్తు ప్రణాళికతో 300 మంది సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలీస్ అధికారులు, సిబ్బందితో ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగింది. రద్దీ ప్రాంతాల్లో అదనపు పోలీస్ బలగాల మోహరింపు చేపట్టారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా ప్రత్యేక ట్రాఫిక్ నియంత్రణ చర్యలు తీసుకున్నారు. భక్తులు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఎప్పటికప్పుడు సూచనలు చేశారు. సీసీ కెమెరాలు, పాయింట్ డ్యూటీల ద్వారా నిరంతర నిఘా ఏర్పాటు చేశారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్త చర్యలు తీసుకున్నారు. ఏటి పండుగ సందర్భంగా ప్రజలు, భక్తులు సురక్షితంగా పండుగను జరుపుకునేలా అన్ని విభాగాల సమన్వయంతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశా ప్రజలు పోలీసులకు సహకరించినందు వల్ల ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పండుగను ప్రశాంతంగా నిర్వహించుకున్నట్లు డిఎస్పీ తెలిపారు. పోలీసు అధికారులు, సిబ్బంది సమన్వయంతో వేలాది మంది నెల్లూరు నగర వాసులు, పరిసర ప్రాంత ప్రజలు పాల్గొన్న సంతపేట ఏటి పండుగ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా కొనసాగింది.



## కాగిత రహిత పరిపాలన కొనసాగించండి డా॥ పద్మావతి





**నెల్లూరు, జనవరి 17, ప్రభాతవార్త-వైద్యం :** ప్రజారోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ రాష్ట్ర సంచాలకులు డా॥ పద్మావతి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వారి కార్యాలయమును ఆకస్మికముగా తనిఖీ చేసినారు. వైద్య ఆరోగ్యశాఖ జిల్లా అధికారులు మరియు ప్రోగ్రామ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించినారు. జిల్లాలో వివిధ జాతీయ రాష్ట్ర ఆరోగ్య కార్యక్రమాలు అమలు తీరును నిశ్చితంగా పరిశీలించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిహెచ్చి స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఇకమీదట అన్ని కార్యక్రమాలు ఈ ఆఫీసు ద్వారా నిర్వహించాలసిందిగా, కాగిత రహిత పరిపాలన కొనసాగించవలసిందిగా అధికారుల్ని ఆదేశించారు.ఎట్టి పరిస్థితుల్లోనూ మాన్యువల్ ఫైల్స్ ని నిర్వ హించ కూడదని,అట్లా నిర్వహించిన వారిపై శాఖా పరమైన చర్య తీసుకోబడినని అధికారులను హెచ్చ రించారు. జిల్లాలో పనిచేస్తున్న ప్రతి ఒక్క అధికారి, సిబ్బంది వారికి కేటాయించిన సమయం ప్రకారము ముఖాదారిత హాజరు చేయవలసిందిగా ఆదేశించారు. ముఖ ఆధారిత హాజరులో నిరక్ష్యం వహించిన సిబ్బం దిపై చర్యలు తీసుకోవడానికి వెనకాడబోమని హెచ్చరించారు. ప్రాథమిక ఆరోగ్యంద్రాలు, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు శుభ్రంగా ఉంచుకోవాలని, స్వర్ణాంధ్ర సత్యాంధ్ర పాటించాలని, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య ఆరోగ్య సిబ్బందిని ఆదేశించారు. వ్యాధులు పై నిరంతర నిఘా ఉంచాలని, సదరు సమాచారం వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయాలని, ఎక్కడైనా సరే ఏవైనా వ్యాధులు ప్రబలుతున్నట్లు గుర్తించితే,వెంటనే నివారణ చర్యలు తీసుకొని, అవి తగ్గే వరకు కూడా వైద్య శిబిరాలు నిర్వహిం చవలసిందిగా వైద్య ఆరోగ్య సిబ్బంది ఆదేశించారు. మందులు నిర్వహణ కూడా ఈ ఔషధిలో నమోదు చేయవలసిందిగా, ఓపి సేవలు, వ్యాధి నిర్ధారణ పరీక్షలు, సంస్థాగత ప్రసవాలు మెరుగుపరచవలసిందిగా వైద్య ఆరోగ్య సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ వి సుజాత, డిఎల్‌ఎటివో డాక్టర్ షేక్ ఖాదర్ వలీ, డి ఐ ఓ డాక్టర్ ఎ ఉమామహేశ్వరి, కావలి డిప్యూటీ డీఎంహెచ్వో డాక్టర్ బిజిత సంచార చికిత్స నోడల్ అధికారి డాక్టర్ అమరేంద్రనాథ్ రెడ్డి, డిఎన్‌ఎంఓ డాక్టర్ సురేంద్ర, డెమో కే కనక రత్నం ఎపిడి మియాలజిస్ట్ డాక్టర్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.